ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జనగామ
20
శుక్రవారం 11, ఆగస్టు 2017

కండక్టర్ పోస్టులు కల్లే




- నిలిచిపోయిన రిక్రూట్‌మెంట్
- డ్రైవర్లకే ఆ బాధ్యతలు
- ఇక అన్ని బస్సులలో 'టిమ్స్'
- డిపోల నుంచి వివరాలు కోరిన ఆర్టీసీ
- కార్మికుల్లో మొదలైన ఆందోళన
- డ్రైవర్లపై ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన

2



డ్రైవింగ్ సీట్లో కూర్చొని టిమ్ ద్వారా టిక్కెట్లు ఇస్తున్న డ్రైవర్



టికెట్ ఇష్యూ మిషన్

ఆర్టీసీ బస్సుల్లో రోజురోజుకూ కండక్టర్లు మాయమవుతున్నారు. కొంత కాలంగా వారి రిక్రూట్‌మెంట్ కూడా నిలిచిపోయింది. వారి స్థానంలో క్రమక్రమంగా టికెట్ ఇష్యూ మిషన్ (టిమ్)లు వచ్చేస్తున్నాయి. వాటి ద్వారా డ్రైవర్లే టికెట్లు ఇస్తున్నారు. ఇప్పటికే 50 శాతం బస్సుల్లో వాటిని వినియోగిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగి నూరు శాతం విస్తరించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇందుకోసం అధికారులు కసరత్తు ప్రారంభించారు. సంబంధిత వివరాలు పంపించాలని డిపో మేనేజర్లకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. అంటే భవిష్యత్‌లో కండక్టర్ పోస్టులు కల్ల..

- జనగామ, ఆంధ్రజ్యోతి

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

- జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయుల బైక్‌ర్యాలీలు
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత

20



బచ్చన్నపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

కళాశాలల బంద్ ప్రశాంతం

పర్యవేక్షించిన ఏబీవీపీ నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక

వివరాలు : 3లో..

ఎమ్మార్పీఎస్ ర్యాలీ

కలెక్టరేట్ వద్ద కార్యకర్తల ధర్నా

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్

జేసీకి వినతిపత్రం అందజేత

వివరాలు : 3లో..



పోచంపాడుకు బయలుదేరుతున్న టీఆర్ఎస్ కాన్వాయ్

పోచంపాడుకు పయనం

కాన్వాయ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

భారీ సంఖ్యలో తరలిన టీఆర్ఎస్ నాయకులు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ పథకం శంకుస్థాపనకు హాజరు

6

కనీస వేతనాలు ప్రకటించాలి

- సర్వశిక్షా అభియాన్ టీచర్ల ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా
- జేసీకి వినతిపత్రం అందజేత

వివరాలు : 20లో..

కండక్టర్ మాయం!



జనగామ టీఎస్ఆర్టీసీ బస్ డిపో

- నిలిచిపోయిన రిక్రూట్‌మెంట్
- డ్రైవర్‌కే అన్ని బాధ్యతలు
- ఇక అన్ని బస్సులలో 'టిమ్స్'
- డిపోల నుంచి వివరాలు కోరిన ఆర్టీసీ
- కార్మికుల్లో మొదలైన ఆందోళన
- డ్రైవర్లపై ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన


పల్లెవెలుగు బస్‌లో టిమ్ ద్వారా టిక్కెట్లు ఇస్తున్న మహిళా కండక్టర్

ఆంధ్రజ్యోతి జనగామ: డ్రైవరన్నా జర జాగ్రత్త.. మీరు డ్రైవింగ్ చేసేటప్పుడు మీ కుటుంబాన్ని గుర్తు చేసుకోండి.. మీతో పాటు ప్రయాణికుల ప్రాణాలు వారి కుటుంబాల జీవితాలు మీ చేతుల్లోనే ఉన్నాయని గుర్తించండి....అంటూ డ్రైవర్లను నిత్యం అప్రమత్తం చేస్తున్న టీఎస్ఆర్టీసీ యాజమాన్యం 'టిమ్స్' విధానం పేరుతో వారిలో కలకలం రేపుతోంది. విధి నిర్వహణలో ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ఉంటేనే వందలాది మంది ప్రాణాలు సురక్షితంగా ఉంటాయన్నది సంస్థ భావన. విధి నిర్వహణలో డ్రైవర్లను మానసిక ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్న ఆర్టీసీ...తాజాగా అన్ని రకాల బస్సులలో టికెట్ ఇష్యూ మిషన్స్ (టిమ్స్)ను ప్రవేశపెట్టేందుకు తీసుకున్న నిర్ణయం కలవరానికి గురిచేస్తోంది. ఇందుకు సంబంధించి ఇటీవల యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో అన్ని డిపోల్లో పూర్తిస్థాయిలో టిమ్స్‌ను ప్రవేశపెట్టేందుకు అవసరమైన వివరాలను నివేదించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

వరంగల్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల అధికారులు 'టిమ్స్' కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. టీఎస్ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా 17,500 మంది కండక్టర్లు, 21,000 మంది డ్రైవర్లు విధులు నిర్వరిస్తున్నారు. వీరిలో కండక్టర్లందరికీ ఇప్పటికే 'టిమ్స్'ను అందించగా... డ్రైవర్లలో 10, 500 మందికి పంపిణీ చేశారు. వరంగల్ రీజియన్‌లో ఇప్పటివరకు 50 శాతం బస్సుల్లో టిమ్స్ వినియోగిస్తున్నారు. జనగామ డిపో పరిధిలో 217 మంది డ్రైవర్లు, 263 మంది కండక్టర్లు విధులు నిర్వరిస్తున్నారు.

సవరణపై కార్మికుల్లో ఆందోళన

టీఎస్ఆర్టీసీలో కండక్టర్, డ్రైవర్ ఎవరి విధులు వారు మాత్రమే నిర్వర్తించాలని ఆదేశాలు ఉన్నాయి. ఆర్టీసీ సంస్థ ప్రారంభమైనప్పటి నుంచి కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో సైతం ప్రత్యేకంగా ఆ నిబంధనలు అమలవుతూ వస్తున్నాయి. ఇదిలా ఉంటే అధికారులు డ్రైవర్ కమ్ కండక్టర్ విధులు నిర్వర్తించాలంటూ తాజాగా ఆదేశాలు జారీ చేయడంతో కొందరు కార్మికులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పారిశ్రామిక వివాదాల చట్టం రూల్ నెంబర్-72 ప్రకారం అధికారుల ఆదేశాలు చెల్లవంటూ న్యాయస్థానం తేల్చడంతో ప్రభుత్వం ఆ చట్టంలో సవరణలు చేపట్టింది. ఆ సవరణల ఆధారంగా డ్రైవర్ విధులతో పాటు కండక్టర్ విధులకు సైతం వినియోగించుకునేందుకు వీలుగా పూర్తి స్థాయిలో టిమ్స్‌ను ప్రవేశపెడుతుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. తమపై తీవ్ర పని ఒత్తిడి పెరగడం ఖాయమని వాపోతున్నారు.

మొదలైంది ఇలా..

ప్రయాణికుల సౌకర్యార్థం పలు రకాల పేర్లతో ఏసీ బస్సులను అందుబాటులోకి తెచ్చిన యాజమాన్యం టిమ్స్‌ను ప్రవేశపెట్టడానికి శ్రీకారం చూట్టింది. హైటెక్, వజ్ర, ఇంద్ర బస్సుల్లో పరిమిత సీట్లు మాత్రమే ఉండటం, వాటిలో కొన్ని సీట్లు రిజర్వేషన్ కింద బుక్ అయ్యే ఆవకాశం ఉండటం.. మార్గమధ్యలో ప్రయాణికులు ఎక్కువగా ఎక్కిదిగే పరిస్థితులు లేకపోవడం వంటి కారణాలను చూసే డ్రైవర్లకు టిమ్స్ పరిచయం చేసింది. అవసరమైతే ఒకటి, రెండు టిక్కెట్లను డ్రైవర్ ఒక్కడే చూసుకోవడానికి వీలుగా ఉంటుందని భావించింది. కాని ఆ తరువాత ప్రత్యేక బస్సుల్లో కండక్టర్ విధులు అవసరమే లేదన్న వాదనలను తెరపైకి తెచ్చింది. అలా ప్రారంభమైన టిమ్స్ మిషన్లు ఇప్పుడు పల్లెవెలుగు బస్సుల్లో సైతం ప్రవేశించాయి. గరుడ, ఇంద్ర, రాజధాని, సూపర్ డీలక్స్, డీలక్స్, ఎ క్స్‌ప్రెస్ మినీ బస్సులు, మినీ వజ్ర బస్సుల్లో సైతం టిమ్స్‌ను ప్రవేశపెడుతుండటం వల్ల తమపై తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతోందంటూ డ్రైవర్లు ఆందోళనలు చేపడుతునే ఉన్నారు. మరో వైపు కండక్టర్ల సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతోందంటూ ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది నుంచి ఇప్పటివరకు ఆర్టీసీలో కొత్తగా కండక్టర్ల రిక్రూట్‌మెంట్ చేపట్టకపోవడంతో దాదాపు రెండు వేల మంది కార్మికుల సంఖ్య తగ్గిపోయింది.


టికెట్ ఇష్యూ మిషన్

విధుల్లో భారం- పొంచి ఉన్న ప్రమాదం

టిమ్స్‌తో డ్రైవర్ ఒక్కరే కండక్టర్ విధులు కూడా సాగించాలంటే పనిభారంతో పాటు ప్రమాదం పొంచిఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. డ్రైవింగ్ చేస్తూ టికెట్లను బుక్ చేసుకోవడం వల్ల సమయం వృధా అవడమే కాకుండా వారి దృష్టి పక్కదారి పట్టే ఆవకాశం ఉంది. ఇప్పటికే కొందరు డ్రైవర్లు ఓవైపు టిక్కెట్లు ఇస్తూనే మరోవైపు బస్సులను నడిపిస్తున్నారు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు సెల్ ఫోన్ వినియోగించడం, ఇతర పనులు చేయడం నిషిద్ధం. అయినప్పటికీ అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే కొందరు టిమ్స్‌తో టిక్కెట్లు ఇస్తునే డ్రైవింగ్ చేస్తున్నారు. ఈ వైనం రహదారి భద్రతకు గొడ్డలిపెట్టులాంటిదన్నది కార్మికుల వాదన. ఇప్పటికే కిలోమీటర్లను పెంచాలని, పని గంటలను పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో టిమ్స్‌ను సైతం పూర్తిస్థాయిలో ప్రవేశపెడితే పని ఒత్తిడి అధికమై ప్రమాదాల సంఖ్య పెరిగే ఆవకాశం ఉందని కార్మికులు వాపోతున్నారు.

అమలు కాని నిబంధనలు

బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండటం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాల్లో సహాయక చర్యలు కానరాకుండా పోతున్నాయనే వాదనలు గతంలో వినిపించాయి. రోడ్డు ప్రమాదాల్లో ఏసీ బస్సులు ఎక్కువ శాతం ప్రమాదానికి గురవుతున్నాయి. ఏసీ బస్సుల్లో డ్రైవర్‌కు క్యాబిన్ ఉండటం, సహచరులు లేకపోవడం, ప్రయాణికులున్న క్యాబిన్‌కు సైతం తలుపులు బిగించి ఉండటం, ఏ ఆపద వచ్చినా సమాచారం చేరవేసుకునే వ్యవస్థ లేకపోవడంతో ఏదైనా జరిగినప్పుడు భారీ నష్టం వాటిల్లుతుందని ప్రయాణికులు అంటున్నారు. దాంతో కొంత కాలం ఒక అటెండర్‌ను నియమించి ఆ తర్వాత వదిలేశారు. ఏది ఏమైనా ప్రమాదాలు నివారించాలంటే డ్రైవర్లపై పని ఒత్తిడి తగ్గించాలని, టిమ్స్ ప్రవేశపెట్టినా వాటి నిర్వహణకు ప్రత్యేకంగా కండక్టర్లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

డ్రైవర్లపై పని భారం పెరగదు..

శ్రీనివాసరావు, డిపో మేనేజర్, జనగామ



డ్రైవర్లపై భారం పడుతుందనడంలో వాస్తవం లేదు. టిమ్స్ వినియోగం ద్వారా పేపర్‌ఖర్చు, ప్రింటింగ్ ఖర్చు తగ్గడంతో పాటు వేగంగా టిక్కెట్లు జారీ చేసే ఆవకాశం ఉంటుందనే ఉద్దేశంతోనే ఈ మిషన్లను ప్రవేశపెట్టాం. కొంతకాలంగా ఆర్టీసీలో కండక్టర్ల రిక్రూట్‌మెంట్ ఆగిపోయిన మాట వాస్తవమే. కొత్తగా ప్రవేశపెట్టిన వజ్ర, ఇంద్ర లాంటి బస్సులలో కండక్టర్ లేకుండా డ్రైవర్లే టిమ్స్ మిషన్లు వినియోగిస్తున్నారు. మరికొన్ని బస్సులకు ముందే టిక్కెట్లు రిజర్వేషన్ చేయించుకునే సదుపాయం కల్పించాం. అదేవిధంగా జనగామ డిపోలో కండక్టర్లకు కూడా టిమ్ మిషన్లు ఇచ్చాం. వారిని తగ్గించే ప్రసక్తే లేదు.

ఎంఐఎంను స్థాపించింది నిజాం వారసులే


లింగాలఘణపురంలో వినతి పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు

- అందుకే విమోచనాన్ని అధికారికంగా నిర్వహించడంలేదు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కెవిఎల్ఎన్‌రెడ్డి

లింగాలఘణపురం: తెలంగాణ ప్రాంతాన్ని నిలువెల్లా పీడించిన నిజాం రాజు ఖాసీం రజ్వీ వారసులే ఎంఐఎంను స్థాపించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కెవిఎల్ఎన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఎంఐఎంకు భయపడే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన అన్నారు . గురువారం లింగాలఘణపురం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కెవిఎల్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవం పేరుతో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించిన తర్వాత కేసీఆర్ అందరిని మరిచిపోయారని విమర్శించారు గతంలో స్వయంగా విమోచన వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసిన కేసీఆర్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎంఐఎంకు భయపడిపోతున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఆత్మగౌరవం కాపాడుకోవాలని ఇందుకోసం తెలంగాణ విమోచన వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చేరబుడ్డి రమేశ్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వెంకట్‌రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు కుంటి రాంచందర్ జిల్లా నాయకులు గౌరెల్లి భవానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కుపల్లి ఆగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞాపురం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలను మభ్యపెడుతున్న సీఎం కేసీఆర్'


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

చిలుపూర్ : కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలుపరుచకుండా మభ్యపెట్టడానికే ప్రయత్నిస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో టీడీపీ మండలాధ్యక్షుడు మారబోయిన ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. టీడీపీ మొదటినుంచి తెలంగాణాకు ఏమాత్రం వ్యతిరేకం కాదన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు. పాత చేర్యాల, ఘన్‌పూర్, జనగామ, పాలకుర్తి నియోజకవర్గాల రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని దేవాదుల ద్వారా రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరందిచాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా నీరందించలేదని ఆరోపించారు. ప్రభుత్వం చిలుపూర్ మండలంలో నూతనంగా నిర్మించనున్న రిజర్వాయర్ విషయంలో భూనిర్వాసితులకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కడియం శ్రీహరి త్వరలో పనులు ప్రారంభమవుతాయని ప్రకటనలు చేస్తే, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య ఐదు రోజుల క్రితం రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించి ప్రజలను అయోమయానికి గురిచేసాడన్నారు. ఇప్పటికైనా రిజర్వాయర్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించడంతో పాటు ప్రజలకిచ్చిన ప్రతీ వాగ్ధానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గట్టు ప్రసాద్ బాబు, జిల్లా కార్యదర్శి నాయకులు బైరపాక ప్రభాకర్, చొల్లేటి కృష్ణారెడ్డి, మోహన్ నాయక్, రమేష్, సట్ల లింగయ్య, కనకం రవీందర్, పుట్ట రజినీకాంత్, సా రయ్య, ఎడ్ల యాదగిరి, రఫీఖ్, శ్రీనివాస్, రామకృష్ణ, రాజు, బత్తిని ఎల్లాగౌడ్, ఖలీల్ పాల్గొన్నారు.



క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలను బంద్ చేస్తున్న ఏబీవీపీ నాయకులు



నర్మెటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను బంద్ చేస్తున్న నాయకులు

- లేకుంటే ఉద్యమాలు మరింత ఉధృతం
- జనగామ ఏబీవీపీ శాఖ
- జిల్లా వ్యాప్తంగా కళాశాలల బంద్ ప్రశాంతం

విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం వీడాలి

జనగామ ఎడ్యుకేషన్: రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతకింది సంతోష్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పలు జిల్లాల్లో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ సమస్యలపై పోరాడిన విద్యార్థులపై బూటకపు కేసులు పెట్టడం ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు ఉండవని చెప్పిన ముఖ్యమంత్రి 30వ యాక్ట్ విధించి విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఉద్యోగులకు జీతాలు పెంచిన సర్కార్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. ప్రభుత్వాలను నిలబెట్టాలన్నా, దించేయాలన్నా విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి కొత్తగా విడుదల చేయబోయే స్కాలర్‌షిప్‌లను పెంచి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలన్నారు.

లేకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మధు, ఉల్లెంగుల రాజు, నాగరాజు, రమేష్, శ్రీకాంత్, పవన్, అభినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో...

నర్మెట: జనగామలో ఏబీవీపీ నాయకులపై లాఠీచార్జి చేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ దేవసాని శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయనుకుంటే, లక్ష ఉద్యోగాలు ఇస్తానని గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్యామ్, కృష్ణ, దినేష్, హరీష్, సంపత్, రజినీకాంత్, నవీన్, అరవింద్, రమేష్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేషాపూర్‌లో బాలిక అదృశ్యం

రఘునాథపల్లి రూరల్ : మండంలోని ఫత్తేషాపూర్ గ్రామానికి చెందిన గాజుల పాటి శ్రావణి (22) రెండు రోజులుగా కనిపించకుండా పోయిందని ఆ మె తండ్రి మనోహర్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం ఉదయం 11 గంటలకు జనగామలోని డిగ్రీ కళాశాలకు నుంచి సర్టిఫికెట్లు తెచ్చుకుంటామని ఇంట్లో చెప్పి వెళ్లిందని ఆమె తండ్రి ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కళాశాలకు వెళ్లిన ఆమె రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు. కానీ, ఎలాంటి ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు.

పేకాట కేసులో ఇద్దరి అరెస్టు...

రఘునాథపల్లి గ్రామానికి చెందిన మోటం శివ, మోటం మహేష్ అనే ఇద్దరిని పేకాట ఆడుతుండగా గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు. వారి నుంచి రూ.2500 నగదును కూడ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య

ఐసీడీఎస్ పీడీ పద్మజారమణ

దేవరుప్పుల: అంగన్‌వాడీ సెంటర్లలో ఇంగ్లీష్ మీడియం విద్య బోధిస్తున్నారని, సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ పద్మజారమణ కోరారు. గురువారం మండలంలోని పెద్దమడూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ(ఎర్లీ ఎడ్యుకేషన్ కేర్ దినోత్సవం) కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె తల్లులకు కార్డులు అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కేజీటూపీజీ విద్యలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను ఆంగ్లంలో బోధించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించకుండా అం గన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమడూరులో అంగన్‌వాడీ సెంటర్ వద్ద తల్లులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ పద్మజారమణ

గుడుంబా విక్రేతల బైండోవర్

చిలుపూర్ : గతంలో గుడుంబా విక్రయాలు జరిపి ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధి అవకాశాలు పొందుతున్న ముగ్గురు వ్యక్తులను ముందస్తు చర్యల్లో భాగంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై జె. గంగాబాయి తెలిపారు. గురువారం ఆమె చిలుపూర్‌లో మాట్లాడుతూ మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన చిర్ర సమ్మక్క, మారపాక ఐలమ్మ, చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన చుక్క వెంకటయ్యలు బైండోవర్ అయిన వారిలో ఉన్నారన్నారు. కాగా, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం వివిధ రకాల లోన్లను మంజూరు చేస్తోందన్నారు. వీరంతా భవిష్యత్‌లో గుడుంబా వ్యాపారం వైపు దృష్టి సారించకుండా బైండోవర్ కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారుల ఎదుట హాజరు పరిచామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు మల్లారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా విక్రయించి, మానేసిన వారిని ఎమ్మార్వై సురేష్ ఎదుట బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

గుండాల : మండల కేంద్రంలో జులై 31న తండ్రిని హతమార్చిన కొడుకును గుండాల పోలీసులు అరెస్టు చేశారు. గుండాల పోలీస్‌స్టేషన్‌లో గురువారం సీఐ తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన అన్నెపర్తి నర్సయ్య మద్యం సేవించి భార్య ఈదమ్మను బూతులు తిడుతుండగా కుమారుడు రాజు కర్రతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. గాయపడ్డ న ర్సయ్యను హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలింగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య ఈదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు గురువారం రాజును అరెస్టు చేసి ఆలేరు కోర్టుకు తరలించారు. సీఐ వెంట ఎస్సై పురేందర్ భట్, కానిస్టేబుల్ రాంచందర్ ఉన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



చంద్రయ్య (ఫైల్)

తరిగొప్పుల : మండలంలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన వీఆర్‌ఏ దిండిగాల చంద్రయ్య(57) అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ముప్పై సంవత్సరాలుగా వీఆర్‌ఏగా సేవలందిస్తున్న చంద్రయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడని వారు తెలిపారు. కాగా, తహసీల్దార్ మహ్మద్ సలీం మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి ప్రభుత్వం తరుపున రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో జయాలు, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచ్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

కలెక్టరేట్ ఎదుట ధర్నా

జనగామ టౌన్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో ప్రభుత్వం వర్గీకరణ చేపట్టాలని నినాదాలు చేస్తూ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ముట్టడికి యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గేటు ఎదుట గంట పాటు ధర్నా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు ఇనుముల నర్సయ్య, కన్నారపు ఉపేందర్, పరుశరాములు, రాగల్ల ఉపేందర్, బక్క మారయ్య, మల్లేషం తదితరులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను మోసం చేయకుండా వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడంలో చిత్తశుద్ధి చూపాలన్నారు. మోసం చేసే పార్టీలు, ప్రభుత్వాలు మాదిగల ఆగ్రహం చవిచూడక తప్పదన్నారు. సీఐ ముసికె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు జాయింట్ కలెక్టర్ వనజాదేవికి మెమొరాండం అందించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాకు రక్షణ కల్పించాలి

డీసీపీ వెంకన్నకు వినతిపత్రం సమర్పించిన గిరిజనులు

రఘునాథపల్లి: తమకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ మేకలగట్టు గ్రామానికి చెందిన గిరిజనులు గురువారం జనగామ డీసీపీ టి.వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. మేకలగట్టు గ్రామంలో గత నెల 26న రాత్రి పెద్దమనిషి చంద్రు ఇంటి ముందు తీజ్ పండుగ పురస్కరించుకొని ఆడపిల్లలు ఆడుకుంటుండగా మాపై అకారణంగా కక్ష పెంచుకున్న ఇస్లావత్ జాను, ఇస్లావత్ మహేందర్ తమను హతమార్చడానికి ప్రయత్నించారన్నారు. గొడ్డలితో నరక బోగా చేయి అడ్డం పెట్టడంతో చేతికి గొడ్డలి కాటు పడిందని నేతావత్ భద్ర య్య వినతి పత్రంలో పేర్కొన్నారు. నాపై గొడ్డలితో దాడి చేస్తుండగా మహేందర్‌ను అడ్డుకున్న రాజుపై దాడి చేయగా తలపై గాయమయిందని, తమపై అకారణంగా కక్ష పెంచుకొని హత్యాయత్నానికి పాల్పడిన జాను, మహేందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని వినతిపత్రంలో డీసీపీని బాధితులు కోరారు.

సీఐటీయూలో ఆటో డ్రైవర్ల కుటుంబాల చేరిక

బచ్చన్నపేట: మండలకేంద్రంలోని 20 మంది ఆటోడ్రైవర్ల కుటుంబాలు సీఐటీయూలో చేరినట్లు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు సమక్షంలో వీరు సభ్యత్వం పొందారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్‌లు కార్మికచట్టాలను నిర్వీర్యం చేస్తూ ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. కనీస వేతనాలు అమలు కాక కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటం లేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో నవీన్,చంద్రం,రాకేశ్, శ్రీకాంత్ తదితరులున్నారు.

దయనీయంగా గుండాల పరిస్థితి

- జనగామ జిల్లాలో కలపడంతో ఇబ్బందుల్లో మండల ప్రజలు
- 2019లో కాంగ్రెస్ పార్టీదే అధికారం
- 'నల్గొండ' డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

గుండాల: గుండాల మండలాన్ని జనగామ జిల్లాలో కలపడం వల్ల అత్యంత దయనీయంగా మారిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండాల మండలాన్ని జనగామజిల్లాలో కలపడం వల్ల మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 59 మండలాల్లో ఒక గుండాల మండలాన్ని మాత్రమే జనగామలో కలపడం సరికాదన్నారు. ఈమండలాన్ని యాదాద్రిజిల్లాలో కలపాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆవెంటనే మండలాన్ని యాదాద్రిజిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి అభూత కల్పనలతో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జీఎస్టీ వల్ల రాష్ట్రానికి పెనుభారం పడుతుందని కాంగ్రెస్ ఎన్నో సార్లు చెప్పినప్పటికీ కేసీఆర్ పట్టించుకోకుండా ఇప్పుడు జీఎస్టీ వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బబ్బూరి సుధాకర్, సర్పంచ్‌లు పురుగుల మల్లేశ్, మేకల రమేశ్, మాజీ ఎంపీటీసీ లింగాల భిక్షం, నాయకులు ఎం.కొండల్‌రెడ్డి, లక్ష్మయ్య, బి.వెంకటేశ్, డి.మల్లయ్య, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అధికారుల చొరవతో సమసిన 'గుడి' వివాదం

బచ్చన్నపేట: మండలంలోని ఆలీంపూర్ గ్రామ దుర్గమ్మఆలయం ఎదుట గల స్థలంలో బేడబుడిగజంగాలు నిర్మించుకున్న వనమైసమ్మతల్లి గుడిని అదే గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కూల్చివేయటంతో గురువారం రెండువర్గాల మధ్య గొడవకు దారితీసింది. సీలింగ్ భూమి అయినందున నాలుగేళ్లుగా వనభోజనాలకు వెళుతున్నామని, అక్కడే గుడి నిర్మించుకున్నామని బేడబుడిగజంగాల నాయకులు తెలిపారు. ఈ విషయమై బచ్చన్నపేట పోలీసులకు పిర్యాదు చేయగా సీఐ కరీముల్లాఖాన్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎస్సై భరత్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపి ఇరువర్గాల మధ్య సయోధ్యను కుదిర్చారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా, గీత కార్మికులు ఈత, తాటి చెట్లు పెంచుకునేందుకు గాను ఆభూమి కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

'కార్పొరేట్ కళాశాలల పర్మిషన్ రద్దు చేయాలి'

జనగామ ఎడ్యుకేషన్: హైదరాబాద్‌లో విద్యావ్యాపారం చేస్తున్న కార్పోరేట్ కళాశాలల పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోతు ధర్మభిక్షం డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ నరేందర్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పలు కళాశాలలు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయన్నారు. సమావేశంలో భాస్కర్, కార్తికెరెడ్డి, వినయ్, ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా 'మహాజన సమాజం' నూతన కార్యవర్గం ఎన్నిక

జనగామ కల్చరల్: ఉన్నతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఏర్పాటైన మహాజన సమాజం జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కోకన్వీనర్ బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర కమిటీ నాయకులు చుక్కా కిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా ఎదునూరి రవీందర్, కోకన్వీనర్లుగా మారబోయిన కనుకరాజు, మాచర్ల యాదగిరి, గుమ్మడిరాగుల సాంబయ్య, బైరగోని కృష్ణమూర్తితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ విగ్రహప్రతిష్ఠకు పూజలు


కడవెండిలో హోమంలో పాల్గొన్న భక్తులు

దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రెండోరోజైన గురువారం బీట్కూరి సంపత్‌కుమా రాచార్య ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన హోమంలో అనేకమంది భక్తులు పాల్గొని పునీతులయ్యారు. కార్యక్రమంలో రవీందర్, రామచొక్కం, శ్రీను, లక్ష్మీనర్సు, సోమయ్య, సత్యనారాయణ, యాదగిరి, ఉపేందర్, లక్ష్మీపతి, దేవేందర్, సురేశ్‌కుమార్, శ్రీకాంత్, కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీ పాఠశాలలో పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

జనగామ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని ఏబీవీ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహంకాళి హరిచంద్రగుప్త మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సాయం చేయడం అలవర్చుకోవాలని, అలాంటప్పుడే సమాజంలోని పేదవిద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. తద్వారా వారు కూడా చదువులో రాణిస్తారన్నారు. పేద విద్యార్థులకు సాయం చేయడం ద్వారా వారిని చదువులో ప్రోత్సహించిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రోజారమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు సామగ్రి వితరణ చేసిన స్వరూపరాణిని పలువురు అభినందించారు.

చిన్ననాటి నుంచే తగిన సంరక్షణ కల్పించాలి

పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన అధికారులు

నర్మెట: పుట్టినప్పటి నుంచే చిన్న పిల్లలకు మంచివాతావరణం, తగిన సంరక్షణ కలిగించినప్పుడే పిల్లల్లో మేధాశక్తి, భాషావికాసం, శారీరకాభివృద్ధి, ప్రేమబాంధావ్యాలు పెరుతాయని టీవీస్, ఏపీ సాంఘిక సేవా సంస్థ ప్రాంతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.సుబ్బారావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో టీవీస్, ఏపీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళ, స్వచ్ఛంద సంస్థల లీడర్లకు పిల్లలసంరక్షణ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లల సంరక్షణ పుస్తకాలను, బాల్యారంభ సంరక్షణ విద్యగీతాల సీడీని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం సుబ్బారావు పిల్లల సంరక్షణపై తల్లిదండ్రులు నిర్వహించాల్సిన బాధ్యతలను, చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. పూర్వ ప్రాథమికవిద్యపై అంగన్‌వాడీటీచర్ల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రిజినల్ కో-ఆర్డినేటర్ నిర్మల డివిజనల్ కోఆర్డినేటర్ దయాకర్, తదితరులున్నారు.

'బాల్య సంరక్షణ విద్యపై అవగాహన అవసరం'


బచ్చన్నపేటలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీటీసీ

బచ్చన్నపేట: మండలకేంద్రంలోని అంజయ్యనగర్‌లోని మూడోఅంగన్‌వాడీకేంద్రంలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చదివేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించాలని ఎంపీటీసీ బొమ్మెన అరుణ, సర్పంచ్ నల్లగోని పుష్పలు కోరారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యనందించటానికి, వారిలోని నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జి. కవిత, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం ఉమారాణి, ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు హేశం, మమత, స్వప్న, జ్యోతి, నవ్య హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ దినోత్సవం

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురం అంగన్‌వాడీకేంద్రంలో ఈసీసీఈ(ఎర్లీ ఎడ్యుకేషన్ కేర్ దినోత్సవం)ఘనంగా జరిపారు. అనంతరం అంగన్‌వాడీకేంద్రంలో పిల్లల తల్లులకు కార్డులు పాఠశాల హెడ్మాస్టర్ అశోక్‌కుమార్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కేజీటూపీజీ విద్యలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో చదివే పిల్లలకు వారి ప్రతిభకు తగ్గట్టుగా మార్కులు వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈకార్డులు రూపొందించిందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాకమ్మ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


సదయ్యగౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

జఫర్‌గడ్: జఫర్‌గడ్ మాజీజడ్పీటీసీ పట్టపూరి సదయ్యగౌడ్ తండ్రి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం సదయ్యగౌడ్‌ను పరామర్శించారు. ఆయన వెంట కుల్ల మోహన్‌రావు, ఎమ్మీ ముజీబ్, ఎస్.వెంకట్రామనర్సయ్య, ఎస్.జగన్, ఇ.సుదర్శన్ తదితరులున్నారు.

13న చేనేత సదస్సు, మెగా ఆరోగ్య శిబిరం

జనగామ టౌన్: అంతర్జాతీయ చేనేత వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13న జిల్లాకేంద్రంలో చేనేత సదస్సు, కార్మికుల మెగా వైద్యఆరోగ్య శిబిరం నిర్వహిస్తారని రాష్ట్ర చేనేతకార్మిక సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్, జిల్లా ప్రధానకార్యదర్శి మంచె ఆశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఏకశిల హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత ఆరోగ్యవైద్య శిబిరం సదస్సు నిర్వహిస్తారన్నారు. కలెక్టర్‌తో పాటు కార్మికసంఘం నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు చేనేత కార్మికులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జనార్దన్ కోరారు.

తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడిగా సందీప్



దేవరుప్పుల: తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడిగా నీరటి సందీప్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్ ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ టీజీవీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి మండలాధ్యక్షుడిగా నియమించినందుకు విద్యార్థులకు సేవలందిస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడితో పాటు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వడ్డకొండ వినయ్, నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలతోనే అన్ని జీవులకు మనుగడ

● ప్రజలకు సూచించిన అధికారులు, నాయకులు ● పలు చోట్ల హరితహారం నిర్వహణ



హిమ్మత్‌నగర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్సై రాజన్‌బాబు



కొడకండ్లలో మొక్కలు నాటుతున్న ఎస్సై

లింగాలఘణపురం: మొక్కలతోనే సకల జీవరాశులకు మనుగడ సాధ్యమని జనగామ రూరల్ సీఐ బొంపల్లి తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని కళ్లెం, నాగారం గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ వనాలు పెంచితేనే మానవాళికిమనుగడ ఉంటుందన్నారు. మొక్కలను నాటడంతో పాటుగా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతీ ఒక్కరు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సూరం వేణుగోపాల్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మదార్ తదితరులున్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మూడోవిడత హరితహారం మండలకేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సై ఎస్.రాజన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. నాటిన మొక్కలు ఎండిపోకుమండా ఉండటానికి మండలంలోని కోనాయచలం సర్పంచ్ తిరుపతి స్వయంగా మొక్కలకు నీరు పోశారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అని ఎస్సై సత్యనారాయణ ప్రజలకు సూచించారు. మండలంలోని పాఖాల ప్రభుత్వ పాఠశాలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మండలంలోని రామవరం, ఏడునూతుల గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు మొక్కల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాకీ లలిత సర్పంచ్ ఉప్పలమ్మ, హెచ్ఎం కుంచం రమేశ్, ఉపాధ్యాయ సిబ్బంది, పీసీలు నరోత్తంరెడ్డి, సాంబయ్య, సతీష్, సురేష్, సాయి, నరేందర్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ శివారు మైనారిటీ గురుకుల పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంలో 2 వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఐ రావులనరేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మైనారిటీ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, సర్పంచ్ అక్కిరెడ్డి ఆగారెడ్డి, ఎంపీటీసీ పులి యాకయ్య, పీఏసీఎస్ చైర్మన్ గట్టు రమేష్, పోలీసులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా అండలేకుండా చేస్తున్న సీపీఎస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. స్టేషన్ ఘన్‌పూర్ తహసీల్ ఎదుట ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.సుదర్శనం, యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, టీపీటీఎఫ్ జిల్లాఅధ్యక్షుడు ఎస్.కుమారస్వామి మాట్లాడారు. పాత విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులంతా సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నా అమలు చేయడం దారుణమన్నారు.

కార్యక్రమంలో యాతంరమేశ్, ఫాతిమారాణి, రామకృష్ణ, పి.సుదర్శన్‌రెడ్డి, వి.కొంరెల్లి, సురేందర్‌రెడ్డి, సిరాజుద్దీన్, నాగార్జునరావు, ఎం.శ్రీనివాస్, వి.మురళీధర్, ఎన్.పద్మ తదితరులున్నారు.

లింగాలఘణపురం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మినారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకుముందు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా 1.20 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్‌తో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో డీటీఎఫ్ బాధ్యులు ఎం. శ్రీనివాసాచారి, శ్రీనివాసులు, టీపీటీఎఫ్ బాధ్యులు రాజు, శివకుమార్, సత్యనారాయణ, రాజాహన్మంత్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు వెంకటస్వామి, టీసీపీఎస్ఈఏ బాధ్యులు రమేశ్, ఉపేందర్, డీటీఎఫ్ అధ్యాపక జ్వాల ఎడిటర్ జి. కళావతి, టీసీపీఎస్ఈఏ కార్యదర్శి కేమిడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

'గీతకార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

జఫర్‌గడ్: తరతరాలుగా కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కల్లు గీతకార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లాకార్యదర్శి వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లా కల్లుగీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వాయిపాపన్న యాదిలో ప్రచారరథం గురువారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అత్యధికంగా గీతకార్మికులు ఇప్పటికీ కులవృత్తినే నమ్ముకున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. 50 ఏళ్ళు దాటిన గీతకార్మికులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్రఉప్పల య్య, మండలాధ్యక్షుడు మేర్గునర్సింగం, బైరిచందు, యాదగిరిగౌడ్,రమేష్, సమ్మయ్య,నాగరాజు,సంపత్,రాజు, స్వామి, కొమురెల్లి,లక్ష్మినారాయణ,యాదగిరి తదితరులున్నారు.

'జాగృతి' నియోజకవర్గ కన్వీనర్‌గా రంగు రాజు



రఘునాథపల్లి: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన రంగు రాజుగౌడ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంగు రాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సంస్థాగతంగా విద్యార్థి విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన జాగృతవిద్యార్థి విభాగం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పాలకుర్తిలో రేషన్ డీలర్లకు ఈ-పాస్ విధానంపై శిక్షణ

పాలకుర్తి: రేషన్‌డీలర్లకు ఈ- పాస్ విధానంపై శిక్షణాతరగుతులు శుక్రవారం ఎండీపీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మగాని రమేష్ తెలిపారు. ఈ శిక్షణకు పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల డీలర్లు తప్పక హాజరుకావాలన్నారు.

'బ్యాంకు సేవలు పునరుద్ధరించాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: బ్యాంకుమిత్ర ద్వారా అందిస్తున్న బ్యాంకు సేవలను పునరుద్ధరించాలని సముద్రాల గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామీణ వికాస బ్యాంకు సముద్రాలకు బ్యాంకుమిత్ర ద్వారా సేవలు అందిస్తుంది. ఖాతాదారులు లావాదేవీలు, ఈజీఎస్ కూలీల పేమెంట్లు, పింఛన్లు బ్యాంకుమిత్ర ద్వారా నిర్వహించేవారు. ఐతే సర్వర్ డౌన్ పేరుతో రెండు నెలలుగా బ్యాంకుమిత్ర సేవలు నిలిచిపోవడంతో ప్రతీ చిన్నపనికి మండలకేంద్రానికి వెళ్లేందుకు ఖాతాదారులు ఇబ్బందులకు గురైతున్నారు. ఈ విషయంపై బ్యాంకుమిత్ర మహేందర్‌ను గురువారం గ్రామస్థులు నిలదీయగా సర్వర్‌డౌన్‌తో ఆపరేటింగ్‌మిషన్ పనిచేయడం లేదన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ లలితాదేవి మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలను గుర్తించి తక్షణం గ్రామంలో బ్యాంకు మిత్ర ద్వారా సేవలు అందించాలని కోరారు.

మత్తు పానీయాలు సేవించవద్దు

విద్యార్థులకు, యువతకు సూచించిన పోలీసులు

చిలుపూర్: విద్యార్థులు మత్తు పానీయాలతో పాటు నిషేధిత డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండి, వాటిని సేవించవద్దని ఎక్సైజ్ ఎస్సై గంగాబాయి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వంగాల జగన్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి విలువైన ప్రాణాలు అనతికాలంలోనే కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్సై గంగాబాయి విద్యార్థులతో డ్రగ్స్‌లాంటి దురలవాట్లను దరిచేరనివ్వమని ప్రతిజ్ఞ చేయించారు. హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శైలజ, హిమాద్రి, శ్రవణ్‌కుమార్, పద్మజ, మల్కాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చందు, హెచ్ఈవో రాంకిషన్, ఏఎన్ఎం పద్మజ తదితరులున్నారు.

'మాదకద్రవ్యాలతో దేశ భవిష్యత్‌కు ప్రమాదం'

జనగామ కల్చరల్: యువకులు మాదకద్రవ్యాలకు బానిసలైతే దేశ భవిష్యత్‌కే ప్రమాదమని జనగామ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సైలు సీహెచ్ పవన్, సుధీర్‌కుమార్ అన్నారు. చౌడారం తెలంగాణమోడల్‌స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలు-వాటి పర్యావసనాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సే నో టూ డ్రగ్స్ పై విద్యార్థులచే ప్రమాణం చేయించారు.

ఎస్సీ రుణాలకోసం దరఖాస్తుల ఆహ్వానం

దేవరుప్పుల: 2017-18 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్సీ లబ్ధిదారులకు వ్యక్తిగత రుణాలు ఇచ్చేందుకు దరఖాస్తులకు ఆహ్వానించినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల గడువు తేదీ ఈనెల 15వరకు, లబ్ధిదారులను ఈనెల 31నుంచి సెప్టెంబర్ 3వరకు గుర్తిస్తారని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఎస్సీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

18న మండలసర్వసభ్య సమావేశం

జనగామ రూరల్: ఈ నెల 18న మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11.30 గంటలకు మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహ్మద్ హాషీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సముద్రాలకు ఎల్ఈడీ వెలుగులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని సముద్రాల వీధుల్లో నేటినుంచి ఎల్ఈడీ బల్బులు వెలుగనున్నాయి. ఇందుకోసం సర్పంచ్‌కుమారస్వామి గ్రామంలో దాదాపు వంద ఎల్ఈడీ బల్బులు బిగించేందుకు శ్రీకారం చుట్టారు. మొదటి దఫా 50 బల్బులను గురువారం బిగించగా రెండో దఫా మిగిలిన 50 ఎల్ఈడీ బల్బులు బిగిస్తే గ్రామంలోని అన్ని వీధుల్లో ఎల్ఈడీ వెలుగులు వెదజల్లుతాయన్నారు. గతంలో వేసిన సాధారణ బల్బులతో పోల్చుకుంటే మన్నిక, నాణ్యతతో కూడిన ఈ బల్బులకు ఒక్కొక్కటి రూ.3,600ల చొప్పున ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.



ఎల్ఈడీ బల్బులు బిగిస్తున్న దృశ్యం

13న రంగస్థల పద్యనాటక కళాకారుల సమావేశం

జనగామ కల్చరల్: జిల్లాలో నాటక కళాపరిషత్‌ను ఏర్పాటు చేసే విషయమై 13న జిల్లా కేంద్రంలోని రంగస్థల పద్యనాటక కళాకారుల సమావేశం స్థానిక మహర్షి గురుకులవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కళాభారతి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, శ్రీ వేణుగోపాలస్వామి నాట్య కళామండలిఅధ్యక్షుడు ఎస్.వైకుంఠం తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక కళాకారులంతా సమావేశానికి హాజరై నాటకకళాపరిషత్ ఏర్పాటుకు సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

పోచంపాడుకు తరలిన టీఆర్ఎస్ నాయకులు



పాలకుర్తి నుంచి తరలివెళుతున్న టీఆర్ఎస్ నాయకులు

జనగామ టౌన్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో గురువారం జరిగిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ పథకం శంకుస్థాపన కార్యక్రమానికి జనగామ జిల్లా నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. జనగామ నుంచి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పాలకుర్తి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. జనగామ నుంచి తరలివెళ్లి కార్యకర్తల కాన్వాయ్‌కి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి, కౌన్సిలర్‌లు గజ్జల నర్సిరెడ్డి, ఎండీ.ఎజాజ్, కొన్యాల జానార్ధన్‌రెడ్డి, ఉల్లెంగుల కృష్ణ, లెనిన్, ఉడుగుల నర్సింహులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : పోచంపాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ శంకుస్థాపన సభకు గురువారం మండలం నుంచి టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. రాజీవ్ చౌరస్తాలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరమనేని యాకాంతరావు వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుంచి వెయ్యి మంది కార్యకర్తలు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు నాగిరెడ్డి, రాంబాబు, దీపక్, పులి ఎలేంద్ర, కమ్మగాని రమేష్, గూడ దామోదర్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండలకేంద్రంతో పాటు మండలంలోని పలుగ్రామాల్లో గురువారం పోచంపాడు సభకు టీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని 18గ్రామాలనుంచి 18బస్సులల్లో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. వెళ్లిన వారిలో కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ తీగల దయాకర్, వైస్ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, టీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు బస్వ మల్లేశం, మేకపోతుల ఆంజనేయులు, మొలుగూరి రమేష్, జోగుసోమనర్సయ్య నాయకులు జేరిపోతుల సాయిలు, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, కాశబోయిన యాకయ్య, కారుపోతుల భిక్షపతి, ఆలకుంట్ల యాదగిరి, పాల్గొన్నారు.

చిలుపూర్‌లో....

చిలుపూర్ : పోచంపాడులో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగసభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. గురువారం టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తరలివెళ్ళారు.

నైజాంకు వారసుడిగా ఎదుగుతున్న కేసీఆర్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి

గుండాల: ముఖ్యమంత్రి కేసీఆర్ నైజాంకు వారసుడిగా ఎదుగుతున్నాడని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. గుండాల మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు ఉన్నంత వరకు కమ్యునిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. సీపీఐ పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సీపీఐ మిలట్రీలాగా ముందుండి నడిపించిందని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత జాతీయ నాయకులను నా కొడుకులు అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కమ్యునిస్టు పార్టీని వ్యతిరేకించన హిట్లర్ అంతటోడే కాలగర్భంలో కలిసిపోయాడు. అటువంటిది కేసీఆర్ ఎంతటోడని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నాడని నోటికి వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడుతున్నాడని అధికారం ఎప్పటికి శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. జీఎస్‌టీ వల్ల సంపన్న వర్గాలకు లాభం చేకూరిందని సామాన్య ప్రజలపై భారం పడుతుందని అన్నారు. మోదీ మెప్పు కోసం ముఖ్యమంత్రి హోదాలో ఉండి జీఎస్‌టీ విధానంపై తొందరపాటు నిర్ణయం తీసుకున్నాడని ఇప్పుడు ఏమి తెలియనట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి, మండల కార్యదర్శి హరిశ్చంద్ర నాయకులు, పులి నర్సయ్య, అక్తర్‌పాషా, సాయిలు, మోహన్‌రెడ్డి. రాంచంధర్, సత్యనారాయణ, ఏసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మాయమాటలతో నిలువునా ముంచాడు..

● నగరంలో నకిలీ బాబా మోసం ● రూ.14లక్షలు కోల్పోయిన ముస్లిం కుటుంబం ● కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు

వరంగల్ అర్బన్‌క్రైం: మాయమాటలతో తమను నమ్మించి డబ్బులు కాజేసిన పీర్‌బాబా నుంచి డబ్బులు ఇప్పించి అతడి మనుషుల నుంచి కాపాడాలని ఓ ముస్లిం కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. మంత్రాలతో డబ్బులు రెట్టింపు చేస్తానని తమవద్ద పెద్ద ఎత్తున డబ్బులు గుంజాడని, చివరకు మోసాన్ని గ్రహించి డబ్బులు తిరిగివ్వాలని కోరితే తన మనుషులతో చంపడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితులు సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఖాజామొయినొద్దీన్, అతని భార్య నాజ్‌నీర్ మన్సూర్‌తో పాటు సుబేదారి సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... హన్మకొండ జులైవాడకు చెందిన ఖాజామొయినొద్దీన్ వరంగల్ ఎన్‌ఐటీలో ఎంటెక్ పూర్తిచేసి 2009లో ఉద్యోగం నిమిత్తం దుబాయ్‌కి వెళ్లాడు. ఆ తర్వాత శంభునిపేటకు చెందిన ఆయన వదిన ద్వారా సయ్యద్ మస్తాన్‌అలీ అలియాస్ అర్మాని బాబా అలియాస్ పీర్‌బాబాతో పరిచయం ఏర్పడింది. మహారాష్ట్రకు చెందిన పీర్‌బాబా పదేళ్లుగా వరంగల్‌లో ఉంటున్నాడు. ఖాజా మొయినొద్దీన్ వద్ద డబ్బులు గుంజాలని ప్లాన్ వేసిన పీర్‌బాబా మోసానికి తెర తీశాడు. మాయ మాటలతో నమ్మించడం ప్రారంభించాడు.

ఎవరైనా చనిపోతే తన మంత్రశక్తితో వారిని నేరుగా దేవుడి వద్దకు పంపిస్తానని చెప్పాడు. దీనిని నమ్మిన ఖాజాకు సర్టిఫికెట్ కూడా ఇచ్చి డబ్బుల కోసం ముగ్గులోకి లాగాడు. ధర్మసాగర్ మండలంలోని ఓ గ్రామంలో దర్గా కడుతున్నానని.. ప్రహరీకి డబ్బులు సహాయం చేయాలని కోరాడు. ఇలా చేస్తే నీకు ప్రమోషన్‌తో పాటు మూడు రెట్లు డబ్బులు అధికం అవుతాయని నమ్మించాడు. దీంతో ఖాజా దుబాయ్ నుంచి రూ.50వేలు పంపించాడు. ఆ తర్వాత దుబాయ్‌లో కంటే తనవద్ద ఉంటే స్వర్గం చూపిస్తానని ఖాజాను 2013లో వరంగల్‌కు పిలిపించాడు. మీరు ఎంత డబ్బు ఇస్తే అంతకు రెట్టింపు చేసి ఇస్తానని నమ్మించాడు. అది నమ్మిన ఖాజా కుటుంబ సభ్యులు 2013 నుంచి ఇప్పటి వరకు రూ.14లక్షలు ముట్టజెప్పారు. ఒకమారు రూ.50వేలు, మరోమారు రూ.2 లక్షలు, మరోమారు రూ.8లక్షలు, చివరగా జెన్‌కోలో ఏఈ ఉద్యోగం ఇప్పిస్తానంటే రూ.3.50 లక్షలు ముట్టజెప్పినట్టు చెప్పారు.

ఇవే కాకుండా తన దర్గా పక్కన వ్యవసాయ భూమి ఉందని, రూ.11 లక్షలు ఇస్తే భూమి కొనిస్తానని నమ్మించాడు. దీంతో ఖాజా రూ.11లక్షలు కూడా ఇచ్చాడు. కానీ, భూయజమాని బూర అశోక్ గౌడ్ భూమిని



భార్యాపిల్లలతో బాధితుడు ఖాజామొయినొద్దీన్

బాబా పేరు మీద నోటరీ చేయించాడు. ఈ క్రమంలో భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని ఖాజా కోరగా బాబా స్పందించలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. చివరికి నేరుగా భూ యజమానితో కలిసి ఖాజా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత తనకు రావాల్సిన రూ.14లక్షలు ఇవ్వాలని ఖాజా కోరడంతో గత మార్చి 29న బాబా తన అనుచరులతో జులైవాడలో ఉంటున్న ఇంటి మీద దాడి చేయించాడు.

ఇదిలావుండగా రెండు మాసాలకు ఒక ఇల్లు మార్చే నకిలీ బాబా ముందుగా రాయపుర, చార్‌బౌళి, ఎల్‌బీ నగర్, మచిలీబజార్‌లో ఉండేవాడని బాధితులు చెప్పారు. తాము అడ్రస్ తెలుసుకుని వెళ్లి డబ్బులు అడగగానే అక్కడి నుంచి మరో చోటికి రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీ చేసి వెళ్లేవాడని చెప్పారు. బాబా మనుషుల నుంచి తమకు ప్రాణభయం ఉందని, తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐపీసీ 354, 420 సెక్షన్‌ల కింద గురువారం కేసు నమోదు చేసినట్టు పోలీసులు చెప్పారు. నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా గాలిస్తున్నామని వెల్లడించారు.

ట్రాఫిక్ పోలీసులపై యువకుడి దాడి

మద్యం మత్తులో హల్‌చల్

రెండు కేసులు నమోదు



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న యువకుడు

వరంగల్ అర్బన్ క్రైం : మద్యం మత్తులో ఓ యువకుడు పోలీసు సిబ్బందిపై దాడి చేశాడు. బ్రీత్ ఎనలైజర్‌తో ఊదమంటే సతాయిస్తూ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇదంతా వరంగల్ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఏసీపీ చైతన్యకుమార్ సమక్షంలోనేజరగడం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం... హన్మకొండకు చెందిన రాజేశ్ అనే యువకుడు బుధవారం రాత్రి స్నేహితుడితో కలిసి హన్మకొండ పెట్రోల్‌పంపు నుంచి భీమారం వైపునకు కారులో వెళ్తున్నాడు. అదే సమయంలో హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు కేయూ జంక్షన్‌లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో వరంగల్ ట్రాఫిక్ ఇన్‌చార్జి, ఏసీపీ చైతన్యకుమార్, హన్మకొండ ట్రాఫిక్ సీఐ కిశోర్‌కుమార్, ఎస్‌ఐలు రవిరాజు,సోమయ్యతో పాటు సిబ్బంది ఉన్నారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రాజేశ్ దూరం నుంచి పోలీసులను చూసి కారు ఆపి కాళ్లకు పనిచెప్పాడు. గమనించిన పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు. దీంతో మద్యం మత్తులో ఉన్న రాజేశ్ ఇద్దరు పోలీసులపై దాడికి దిగాడు. ఎలాగోలా అతన్ని పోలీసులు ఏసీపీ వద్దకు తీసుకువచ్చారు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తుండగా రాజేశ్ సహకరించలేదు. తాను విలేకరినని, తనను ముట్టుకుంటే సీరియస్‌గా ఉంటుందని హెచ్చరించాడు.

చివరికి నలుగురు పోలీసులు పట్టుకుని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా 170 శాతం ఆల్కహాల్ శాతం వచ్చింది. ఈ మేరకు రాజేశ్‌పై డ్రంకెన్ డ్రైవ్ కేసుతో పాటు పోలీసు సిబ్బందిపై దాడి కేసు నమోదుచేశారు. కాగా, దాడికి గురైన పోలీసు సిబ్బంది ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు.

కాకతీయుల కట్టడాలకు గుర్తింపు తీసుకువస్తా..

బోస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్



ఖిలావరంగల్‌లోని శిల్పాలను తిలకిస్తున్న వ్యాగనర్, రిటైర్డు ఐఏఎస్ పాపారావు

ఖిలావరంగల్ : కాకతీయుల కాలంనాటి అద్భుత కళాఖండాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తానని అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్ అన్నారు. ఖిలావరంగల్ మధ్యకోటలోని కాకతీయులశిల్పాలు, కట్టడాలతో పాటు ఖమ్మం రోడ్డులోని మెట్లబావిని గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంనాటి చరిత్ర, పరిపాలనా విధానం అద్భుతమని కొనియాడారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, దక్కన్ హెరిటేజ్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఖిలావరంగల్‌లోని కాకతీయుల కట్టడాలు, రామప్ప, వేయిస్తంభాల దేవాలయం తదితర కట్టడాల గురించి త్వరలో పుస్తకాన్ని వెలువరించనున్నట్లు తెలిపారు. తమ కెమెరాల్లో శిల్పసంపద అందాలను బంధించుకున్నారు. రిటైర్డు ఐఏఎస్, ప్రభుత్వ సలహాదారు పాపారావు మాట్లాడుతూ కాకతీయుల కాలంలోని దేవాలయాలు, నిర్మాణాలు, శిల్ప కళాఖండాలపై రూపొందించనున్న పుస్తకం వాస్తవ రూపంలో ప్రజల మన్ననలను పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ సీఏ మడిపెల్లి మల్లేశం, ఆర్కియాలజీ రంగాచార్యులు(రిటైర్డు డైరెక్టర్), మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, కోట ఇంచార్జి కె.శ్రీకాంత్, గైడ్ డి.రవియాదవ్, అరవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

పసికందు విక్రయంపై విచారణ

ఘటనపై అధికారుల సీరియస్



భూక్యాతండాలో విచారణ చేస్తున్న సీడీపీవో, సీడీవో

పర్వతగిరి(వరంగల్ రూరల్ జిల్లా) : మండలంలోని దౌలత్‌నగర్ శివారు భూక్యాతండాలో పసికందును విక్రయించిన ఘటన పై ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సీరియస్ అయ్యారు. తండాకు గురువారం చేరుకుని విచారణ నిర్వహించారు. పసికందు పుట్టిన అనంతరం గుట్టుచప్పుడు కాకుండా విక్రయించారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తండాలో ఐసీడీఎస్ సీడీపీవో కళాకుమారి, సూపర్‌వైజర్ సలోని, రూరల్ జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి తండాలో విచారణ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త భూక్యా భద్రి ఇంటికి వెళ్లి తనకు జన్మించిన బిడ్డ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్త అయి ఉండి పుట్టిన పసికందును విక్రయించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మాయి పుడితే వదిలించుకోవడం, నిర్ధాక్షిణ్యంగా చంపేయడం వంటి ఘటనలకు పాల్పడవద్దని, పుట్టిన పిల్లలను పెంచడం తల్లిదండ్రులకు భారమనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఆ శిశువులను శిశు విహార్‌కు తరలించి వారి ఆలనా పాలనా తామే స్వయంగా చూసుకుంటామని తెలిపారు.

కాగా, శిశువు విక్రయంపై అంగన్‌వాడీ కార్యకర్త సహా కుటుంబసభ్యులు పొంతనలేని సమాధానాలు చెబుతుండడంతో అధికారులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శిశువు అదృశ్యంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు తండావాసులకు అవగాహన కల్పించారు. ఆడ శిశువులను విక్రయించవద్దని, ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు చేపడుతామన్నారు. ఆడపిల్లను విక్రయించిన ఘటన వెలుగు చూడడంతో తండాతో పాటు మండలంలో చర్చనీయాంశమైంది.



నాగయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క

తెలంగాణ వచ్చాక దొరల పాలనే కొనసాగుతోంది

టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క

డోర్నకల్(మహబూబాబాద్ జిల్లా): సకల జనులు, సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో దొరల పాలన, దోపిడి వ్యవస్థనే కొనసాగుతోందని టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క ఆరోపించారు. డోర్నకల్‌మండలం అందనాలపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మేకల నాగయ్య స్థూపాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో విమలక్క మాట్లాడుతూ రజాకారులు, జమీందార్లు, దేశ్‌ముఖ్‌ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాగయ్య పోరాడి జైలు పాలయ్యాడని చెప్పారు. ఆయన పోరాట చరిత్రను తెలంగాణ సాయుధ పోరాట యోధుల జాబితాలో చేర్చకపోవడం దారుణమన్నారు. 60సంవత్సరాల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ కావాలని ఎన్నో పోరాటాల చేసిన ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రస్తుత తెలంగాణలోనే దోపిడి, అవినీతి ఎక్కువైందని, ప్రభుత్వాన్ని నిలదీసే హక్కును హరించి వేస్తున్నారని విమర్శించారు. దొరల అహంకారం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.

అడవి బిడ్డల పోడు భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందని, మైనారిటీ, దళితులపై విచ్చలవిడిగా దాడులు జరుపుతున్నారని, అందుకు ప్రత్యేక ఉదాహరణ నేరెళ్ల ఘటన అని విమలక్క గుర్తుచేశారు. ఈ ఘటనలో దళితులు గాయపడితే 20 రోజుల తర్వాత మంత్రి కేటీఆర్ పరామర్శించి దెబ్బలు ఏవిధంగా తగిలాయో కమిషన్ వేయించి విచారణ జరిపిస్తామని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంలో దొరల పెత్తనం, దోపిడిపై అందరు ఒక్కతాటిపై రావాలని, యువత ముందుకు రాకపోతే భవిష్యత్‌లో పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అంతమెందించేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కాకి లక్ష్మారెడ్డి, పోటు రంగారావు, పోతినేని సుదర్శన్, తిర్మల్‌రావు, బయ్యారం జడ్పీటీసీ గౌని ఐలయ్య, వెంకన్న, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

రివర్స్ పంపింగ్‌తో ఉమ్మడి జిల్లాకు నష్టం

● ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకంతో ప్రయోజనం లేదు ● బీజేపీ రాష్ట్ర నేతలు టి.రాజేశ్వర్‌రావు, ధర్మారావు

మట్టెవాడ(వరంగల్) : మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి ద్వారా మిడ్ మానేరుకు తరలించిన నీటిని రివర్స్ పంపింగ్‌తో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పంపిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. హన్మకొండలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిపాదించిన 4.25 లక్షల ఎకరాల ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీరు రావడం లేదన్నారు. అందువల్లే కంచనపల్లి ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించారన్నారు. ఎస్సారెస్పీ నుంచి వరంగల్ నగరానికి నీరు రావడానికి అనేక కష్టాలుపడాల్సి వచ్చిందని తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు వల్ల ధర్మసాగర్ చెరువులోకి నీరు వచ్చిందని, లేకుంటే వరంగల్ నగర ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందిపడాల్సి వస్తోందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి(150కి.మీ), మిడ్ మానేరుకు(150కి.మీ), అక్కడి నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (250 కి.మీ)కు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తీసుకెళ్లి వరంగల్ జిల్లాలోని ఎస్సారెస్పీ ఆయకట్టుకు అందిస్తామని ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. ఏటూరునాగారం తుపాకులగూడెంవద్ద నిర్మించతలపెట్టిన బ్యారేజీ ద్వారా 50 టీఎంసీల నీటిని పంపింగ్ చేసి ఆయకట్టును పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. 105 కి.మీ. నుంచి కాకుండా 400కి.మీ నుంచి నీటిని తీసుకువస్తామనడం అర్ధరహితమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు

కడియం సమాధానం చెప్పాలి..

ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాకు జరిగే నష్టంపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జిల్లా ప్రజాప్రతినిధులు రైతులకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులను బలవంతంగా పోచంపాడుకు ఎందుకు తరలించారని ప్రశ్నించారు. దీనిపై ఉద్యమం నిర్వహించడానికి బీజేపీ కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మందాడి సత్యనారాయణరెడ్డి, నాయకులు వంగాల సమ్మిరెడ్డి, రావుల కిషన్, బింగి శ్రీనివాస్, గండ్రాతి యాదగిరి, కొత్త రవి, బన్న ప్రభాకర్, గై సారంగపాణి, రాజేంద్రప్రసాద్, శ్రవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ సస్పెన్షన్

హన్మకొండ టౌన్: నిధుల దుర్వినియోగం ఆరోపణలపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ) పరిధిలోని మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ ఎం.రజితపై సస్పెన్షన్ వేటు పడగా, మరో ముగ్గురికి మెమోలు జారీ చేశారు. మహబూబాబాద్ బ్రాంచ్‌లో రెండు నెలల క్రితం ఆడిట్ నిర్వహిస్తుండగా 2013-14 సంవత్సరానికి సంబంధించి దాదాపు రూ.32లక్షల వ్యత్యాసం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆడిటర్ డీసీసీబీ అధికారుల దృష్టికి తీసుకురాగా విచారణకు ఆదేశించారు. డీసీసీబీ ఏజీఎం రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టిన విచారణలో రూ.5లక్షల 50వేలు దుర్వినియోగం అయినట్లు తేల్చారు. ఈ విచారణ రిపోర్టు ఆధారంగా డీసీసీబీ సీఈవో అంజయ్య బుధవారం బ్రాంచ్ మేనేజర్ రజిత (ప్రస్తుతం నెక్కొండ బ్రాంచ్ మేనేజర్)ను సస్పెండ్ చేయడంతో పాటు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అసిస్టెంట్ మేనేజర్ అశ్రిత, క్లర్క్ నిర్మల, మరో క్లర్క్ శ్రీనివాస్‌రెడ్డిలకు మెమోలు జారీ చేశారు. కాగా, ఉత్తర్వులు గురువారం సంబంధిత ఉద్యోగులకు అందజేశారు.

అంతరిక్ష విద్యపై ఆసక్తి పెంచుకోవాలి

ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ రబీంద్రకుమార్, గుమ్మళ్ల అభినవ్

కురవి(మహబూబాబాద్ జిల్లా) : విద్యార్థులు అంతరిక్ష విద్యపై అవగాహన పెంపొందించుకుని దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ రబీంద్రకుమార్ నాయక్, గుమ్మళ్ల అభినవ్ అన్నారు. ఈ నెల 12న అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ విక్రంసారాబాయి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు అంతరిక్ష విద్యపై అవగాహన కల్పించేందుకు కురవి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వీడియోలు,కరపత్రాలు, పుస్తకాల ద్వారా రాకెట్‌లు తయారుచేసే విధానం, రాకెట్ ద్వారా ఉపగ్రహాలు అంతరిక్షంలోకి పంపే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఇస్రోలో చేరాలంటే చదవాల్సిన సబ్జెక్టుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ హైదరాబాద్ శాస్త్రవేత్తలు స్వప్న, శివశంకర్, కృష్ణప్రియ, ఇంచార్జి హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు దామోదర్, మహేందర్‌రెడ్డి, మాంజీ తదితరులు పాల్గొన్నారు.



ఇస్రోపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

న్యూడెమోక్రసీ పుల్లన్న దళసభ్యుడి లొంగుబాటు

కొత్తగూడ (మహబూబాబాద్ జిల్లా) : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాయల వర్గానికి చెందిన దళ నేత పుల్లన్న దళసభ్యుడు మోతె వీరన్న అలియాస్ వీరారెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కొత్తగూడ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరారెడ్డి అరెస్టును చూపించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌నాయక్ మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన మోతె వీరారెడ్డి 15సంవత్సరాల క్రితం అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూవివాదం పరిష్కారానికి ఎన్డీ దళనేత పుల్లన్నను సంప్రదించాడన్నారు. నాటి నుంచి ఆ దళంలో సభ్యుడిగా కొనసాగాడని చెప్పారు. ఈ క్రమంలో అనారోగ్య కారణాలతో వీరారెడ్డి లొంగిపోయినట్లు తెలిపారు. కాగా, అజ్ఞాతంలో ఉన్నవారు జనజీవన స్రవంతిలో కలవాలని సీఐ సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడ, గంగారం ఎస్సైలు సతీష్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



దళసభ్యుడి అరెస్టు చూపుతున్న సీఐ రమేష్‌నాయక్



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ చంద్రశేఖర్

ఫైలేరియా మాత్రలు వేసుకోవాలి

వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల రాష్ట్ర పరిశీలకుడు చంద్రశేఖర్

ఐనవోలు(వరంగల్ అర్బన్ జిల్లా): ఫైలేరియా(బోధకాలు) వ్యాధి వృద్ధి చెందకుండా ముందు జాగ్రత్తగా సంవత్సరానికి ఒకసారి ప్రభుత్వం సరఫరా చేసే డీఈసీ మాత్రలు వేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ చంద్రశేఖర్ అనారు. నులిపురుగులు,బోధకాలు నిర్మూలన దినోత్సవంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకుగురువారం ఆల్‌బెండోజోల్, డీఈసీ మాత్రలను వేశారు. పున్నేలు, ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య బృందంతో కలిసిఆయన పరిశీలించి మాట్లాడారు. 01-19 ఏళ్ల వయస్సు గల వారికి నులిపురుగుల నిర్మూలనకై అల్‌బెండోజోల్ మాత్రలు, రెండేళ్ల నుంచి వృద్ధాప్యం వయస్సుగల వారికి డీఈసీ మాత్రలను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఆగస్టు 10 నుంచి 13వ తేదీ వరకు జరుపుకునే పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పైడిరాజు, మండల వైద్యాధికారి పద్మశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పున్నేలు మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు అల్‌బెండోజోల్, డీఈసీ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.సత్యానారయణ, ఉపాధ్యాయులు మహేందర్, రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

● మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం

హన్మకొండ, ఆంధ్రజ్యోతి : నర్సంపేటను వరంగల్ రూరల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నర్సంపేట నియోజకవర్గ అఖిల పక్ష జేఏసీ నేతలు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేటకు జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 31 జిల్లాల్లో 30 జిల్లాలకు జిల్లా కేంద్రాలు ప్రకటించి వరంగల్ రూరల్ జిల్లా కేంద్రాన్ని విస్మరించడంతో ఈ జిల్లా పరిధిలోని మండలాల ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు.



చీఫ్ సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, ఇతర జాక్ నాయకులు

ఉమ్మడి వరంగల్ జిల్లాను శాస్త్రీయంగా విభజించకపోగా రాజకీయ కోణంలో మాత్రమే విభజనచేశారని అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి జయశంకర్ జిల్లాలో కలపాలని, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంతాన్ని వరంగల్ అర్బన్‌లో విలీనం చేయాలని ఆందోళనలు జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి గుర్తు చేశారు. వరంగల్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద విద్యా కేంద్రంగా అన్ని వనరులు, వసతులు ఉన్న నర్సంపేటను వరంగల్ రూరల్ కేంద్రంగా ప్రకటించాలని నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు, పార్టీలు జేఏసీగా ఏర్పడి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, ఏరియా హాస్పిటల్, ప్రభుత్వ కార్యాలయాలు ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద పట్టణంగా నర్సంపేట అభివృద్ధి చెందిందని తెలిపారు. నీటి కొరత లేకుండా ఈ ప్రాంతంలో పాఖాల సరస్సు, మాధన్నపేట చెరువు ఉందని తెలిపారు. నర్సంపేటను కాదని వేరొక చోట జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నర్సంపేటను జిల్లా కేంద్రంగా వెంటనే ప్రకటించాలని ప్రకాశ్‌రెడ్డి, జేఏసీనేతలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ నాయకులు అంబటి శ్రీనివాస్, నాగెల్లి సారంగం, ఎర్ర యాకూబ్‌రెడ్డి, బూరుగు రవీందర్ గౌడ్, కొడిదెల సంజయ్‌కుమార్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొట్ల పవన్, ఎస్‌కె జావీద్, బొనగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత


లింగాలఘణపురంలో అల్బెండజోల్ మాత్రలను అందజేస్తున్న అన్నప్రసన్న కుమారి

- నివారణ కోసం జిల్లాలో మూడు రోజుల స్పెషల్ డ్రైవ్
- డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి

లింగాలఘణపురం : నులిపురుగులు పిల్లల్లో రక్తహీనతకు కల్గిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్నప్రసన్నకుమారి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగాలఘణపురంలో అల్బెండజోల్ మందుల పంపిణీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మందులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చిన్నపిల్లలు తరుచూ కడుపు నొప్పితో బాధపడటానికి నులిపురుగుల సమస్య తీవ్రం కావడం కారణమన్నారు. 1నుంచి 19 ఏళ్ల మధ్య పిల్లల్లో ఈ సమస్య అధికంగా ఉంటుందన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన, పరిసరాల అపరిశుభ్రత కారణంగా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అన్నవాహికలో ఉన్న నులిపురుగులు, కొంకి పురుగులు పేగుల గోడలను పట్టుకుని రక్తాన్ని పీల్చడం వల్ల అనారోగ్యానికి గురవుతాడని తద్వారా పిల్లల్లో ఎదుగుదల సక్రమంగా లేకపోవడం, ముఖం పాలిపోయి నీరసంగా కన్పిస్తారన్నారు.

నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఫైలేరియా సెంట్రల్ కన్సల్టెంట్స్ డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో మలేరియా జోనల్ ఆఫీసర్ ఎంఆర్ రహ్మాన్, సీనియర్ ఎంటమాలజిస్ట్ రమణమూర్తి, మండల వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్, సూపర్‌వైజర్ తుకారం, ఆరోగ్యమిత్ర నల్ల రమేశ్, హెల్త్ అసిస్టెంట్‌లు మైనాల శివాజీ, శ్రీనివాస్, ఏఎన్ఎం స్వరూప, సర్పంచ్ యాదయ్య ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో నులిపురుగుల నిర్మూలన

జేసీ వనజాదేవి


గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న జేసీ

జనగామ ఎడ్యుకేషన్: పరిశుభ్రతను పాటిస్తే నులిపురుగులను నిర్మూలించవచ్చని జేసీ వనజాదేవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనజాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగులు విద్యార్థుల్లో అనేక రకాల వ్యాధులను కల్గిస్తాయన్నారు, అల్బెండజోల్ మాత్రలను వేసుకుంటే పిల్లల్లో రక్తహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు తగ్గిపోతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో 1నుంచి 5 సంవత్సరాలున్న పిల్లలకు వాడవచ్చని, 6నుంచి 19సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలల్లో ఉచితంగా నివారణ మందులను పంపిణీ చేస్తామన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా మరుగుదొడ్లను వాడాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ చలపతి, మాస్ మీడియా జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్, రాములు, ఏఎన్ఎంలు, ఏఎస్‌హెచ్‌లు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో...

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్ ఘన్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా డీ వార్మింగ్ మాత్రలు, బోదకాలు నివారణ మాత్రలు ముమ్మరంగా పంపిణీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో కార్యక్రమాన్ని ఎంపీపీ జగన్‌మోహన్ రెడ్డి, జడ్పీటీసీ బి.స్వామినాయక్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.కరుణాకర్ ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే శారీరకంగా, మానసికంగా, విద్యాపరంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ మండలంలో 76 పాఠశాలలు ఉండగా వాటిలో 58 స్కూళ్లలో 100 శాతం మాత్రలు వేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణకుమారి, రాంమోహన్‌రెడ్డి, ఎ.సతీష్, భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో...

నర్మెట: ప్రతీ ఒక్కరు నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని నర్మెట పీహెచ్‌సీ వైద్యుడు నవీన్‌కుమార్ అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నర్మెట, తరిగొప్పుల మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు వేశారు. రెండు మండలాల్లో 59 పాఠశాలల్లో 6223 మంది విద్యార్థులకు మాత్రలు వేశారు. అంగన్ వాడీ సెంటర్‌లలో 2నుంచి 5 సంవత్సరాలలోపు 1900 మంది పిల్లలకు మాత్రలు వేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి ఇంటింటికి తిరిగి శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు మాత్రలు వేస్తాన్నారు. కార్యక్రమంలో ఎంఈవో భగవాన్, పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో...

జఫర్‌గడ్ : 1 నుంచి 19 ఏళ్ల వయసు కలిగిన పిల్లలు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బత్తిని రాజేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ పిల్లలందరికి ఉచితంగా ఈ మాత్రలు అందించాలన్నారు. మాత్రలు వేయడం వల్ల రక్తహీనతను తట్టుకుని ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఉప్పుగల్లు సర్పంచ్ జి.చిరంజీవి, హెచ్‌ఎం తిరుపతిరెడ్డి, జఫర్‌గడ్ వైద్యాధికారి సీహెచ్.రవికిరణ్, ఆయుష్ వైద్యాధికారి జి.ఉషారాణి, సీహెచ్‌వో రాజమ్మ, పీహెచ్‌ఎన్‌కాంతకుమారి, ఏపీఎంవో శ్రీదేవి, హెచ్‌వీ సదాలక్ష్మి, ఆరోగ్య మిత్ర కిరణ్, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్లలో...

కొడకండ్ల: మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవం, ఫైలేరియా నివారణకు గానూ ప్రభుత్వం ద్వారా అందిన మందుల పంపిణీ కార్యక్రమం జయప్రదం అయినట్లు స్టేషన్ ఘనపూర్ సబ్ యూనిట్ ఆఫీసర్ కిషన్ తెలిపారు. మండలం కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆయన మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆల్బెండజోల్ టాబ్లెట్‌లు 3200 మందికి, డీఈసీ టాబ్లెట్‌లు 6150 మందికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కుడికాలు భాస్కర్, ఎంఈవో పి.నర్సయ్య, ఆయా పాఠశాలల సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చిలుపూర్‌లో...

చిలుపూర్ : రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్కాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చందు ఆధ్వర్యంలో స్థాని క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది కూడా ప్రతీ పాఠశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రో గ్రాం హెల్త్ అధికారి రాంకిషన్, ఏఎన్ఎం పద్మజ, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం రాంచంద్రారెడ్డి, ఎక్సైజ్ ఎస్సై గంగాబాయి, ఉపాధ్యాయు లు శైలజ, హిమాద్రి, శ్రవణ్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో...

తరిగొప్పుల: నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో 1 నుంచి 19 ఏళ్ల మధ్య వారికి అల్బెండజోల్ 400 గ్రాముల మాత్రలు అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఏఎన్ఎం రాధిక ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రజిత, టీచర్లు హేమలత, అరుణజ్యోతి, స్పందన, హేమలత, స్వప్న, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో...

రఘునాథపల్లి రూరల్ : నులి పురుగులు వ్యాధి కారకాలని, వాటి నివారణ కు వైద్యులు కృషి చేయాలని ఎంపీపీ దాసరి అనిత అన్నారు. గురువారం ను లిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అల్బెండజోల్ నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాల వయసున్న ప్రతీ ఒక్కరికి ఈ మందులు విధిగా వేయాలన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్థానిక వైద్యాధికారి గీతాలక్ష్మి విద్యార్థులకు మందులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ మండలంలో మొత్తం 8,155 మంది చిన్నారులకు అల్బెండజోల్ మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అశ్వరావుపల్లి సర్పంచ్ దేవరాయ సార య్య, ఉపసర్పంచ్ కుర్ర రాజు, వైద్యులు బిక్కునాయక్, టి. పాండరి, ఏఎం స్టెల్లా, కార్యదర్శి రామారావు, ఆయా గ్రామాల్లో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


నర్మెటలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంఈవో భగవాన్

'పత్తి సాగులో మెలకువలు పాటించాలి'


గానుగుపహాడ్‌లో పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏవో వీరునాయక్

జనగామ రూరల్: రైతులు పత్తి సాగులో మెలకువలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి వీరునాయక్ సూచించారు. గురువారం మండలంలోని గానుగుపహాడ్, కొర్ర తండా, వెంకిర్యాల గ్రామాల్లో రైతులు వేసిన పత్తి పంటలను మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలు పత్తి సాగుకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి పంటకు పేను బంక, పచ్చదోమ తెగుళ్ల ఆశించే ప్ర మాదముందని, రైతులు తగు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు లాల్‌చంద్, సర్పంచ్ గుర్రం కుమార్, రైతులు కాల్‌రాం, కూకట్ల శ్రీను, ముక్కెర గట్టయ్య, రెడ్డబోయిన బాలస్వామి, గుర్రం మల్లయ్య, యెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పాస్టర్స్ కమిటీ ఎన్నిక

జనగామ టౌన్: పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని అబడెన్డ్ లైఫ్ చర్చి ప్రాంగణంలో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సెంట్రల్ కమిటీ నాయకులు డాక్టర్ కెఎం.జాన్, డాక్టర్ నల్లజాన్, ఫిలిఫ్ పర్యవేక్షణలో కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా కె.మోజస్, ఉపాధ్యక్షుడిగా ఇపి.థామస్, కార్యదర్శిగా జి.నర్సింగరావు, సహాయ కార్యదర్శిగా ఎబి.కరుణాకర్, కోశాధికారిగా వై.చిట్టిబాబు, కార్యవర్గంగా యన్. డెక్నా, టి.నతానేమీలు, దేవదాస్ ఎన్నికయ్యారు.


పాస్టర్స్ కమిటీ సభ్యులు

విద్యాభివృద్ధికి.. శాలసిద్ధి..

- ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ పోర్టల్
- విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై నిరంతర మదింపు
- 7 పాయింట్ల ఎజెండా అమలే ధ్యేయం
- తాము సేవలందించే బడులకు గ్రేడింగ్ ఇచ్చే అవకాశం ఉపాధ్యాయులకే..



వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

ప్రతీ ప్రభుత్వ పాఠశాల పనితీరుపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించనుంది. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ఈ దిశగా చర్యలు చేపట్టింది. ఇందుకోసం 'శాలసిద్ధి' పేరిట ప్రత్యేక వెబ్‌సైట్‌ను గతేడాది జనవరి 10 నుంచి అందుబాటులోకి తెచ్చింది కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ. (ఎమ్‌హెచ్‌ఆర్డీ) బాలల్లో విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమస్యలను పరిష్కరించడమే శాలసిద్ధి అంతిమ ధ్యేయం. ఈ వెబ్‌సైట్ ద్వారా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే తీరుతెన్నులపై ఎంఈవోలకు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ అందించాల్సి ఉంది. అనంతరం స్వయంగా ఉపాధ్యాయులే తాము పనిచేస్తున్న బడులకు మౌలిక వసతులు, బోధనా నైపుణ్యాలు వంటి అంశాల ఆధారంగా శాలసిద్ధి వెబ్‌సైట్‌లో గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.

లోపాలను గుర్తించి.. ప్రణాళిక

విద్యా వ్యవస్థలో నాణ్యత, నిపుణత, కొత్త పాఠ్యాంశాల రూపకల్పన, బోధనా సామర్థ్యం, మౌలికవసతుల కల్పన తదితర అంశాల్లో నిత్యనూతనత్వాన్ని చూపిస్తేనే విద్యా వ్యవస్థ విజయవంతం అవుతుంది. ఈ లక్ష్యాలను సాధిస్తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం, ఉపాధ్యాయులు అపసోపాలు పడుతూనే ఉంటారు. ఎంత చేసినా బోధన - అభ్యసనం మధ్య అస్పష్టత కనిపిస్తూనే ఉంటుంది. నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణయించుకొని నిబద్ధతతో పనిచేస్తూ నిరంతర అధ్యయనం ద్వారా లోపాలను గుర్తించి... వాటిని చక్కదిద్దుకుంటూ వెళ్తే ఏ రంగంలోనైనా పురోగతి సాధ్యమే. విద్యా రంగానికి కూడా ఇదే సూత్రాన్ని అనువర్తించి, పిల్లల్లో సామర్థ్యాల పెంపునకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా పసివాళ్లలో విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించి, వాటిని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. 'శాలసిద్ధి' కార్యక్రమం ద్వారా ప్రతీ పాఠశాలను మూల్యాంకనం చేయనున్నారు. అయితే మన జిల్లాలో సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో శాలసిద్ధి కార్యక్రమం లక్ష్యాలు, వెబ్‌సైట్ నిర్వహణ, పాఠశాలల గ్రేడింగ్‌పై ఎంఈవోలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. పాఠశాల అభివృద్ధికి శాలసిద్ధిలో 7 కీలక అంశాలతో పాటు మూలప్రమాణాలను నిర్దేశించారు. వాటికి సంబంధించిన 49 ప్రామాణికాలు సూచించడం గమనార్హం.

పాఠశాలల మూల్యాంకనం చేస్తారిలా..

తమతమ పాఠశాలలో ఏయే మౌలిక వసతుల కల్పన జరగాలో వాటిలో పనిచేసే ఉపాధ్యాయులే మూల్యాంకనం చేయబోతున్నారు. ఇందులో 3, 2, 1 గ్రేడులు ఇచ్చారు. శాలసిద్ధి సూచించిన 7 ప్రధాన అంశాల పరిశీలన ఆధారంగా పాఠశాల స్థితిని నిర్ధారిస్తారు. ఆయా బడుల్లో పనిచేసే ఉపాధ్యాయులే ఈ మూల్యాంకనం చేసి, స్వయంగా గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఏదైనా పాఠశాలకు అక్కడి ఉపాధ్యాయుడు 3వ గ్రేడు ఇస్తే దానిలో అన్ని సదుపాయాలు ఉన్నట్టు లెక్క. రెండో గ్రేడు ఇస్తే ఫర్వాలేదని అర్థం.. 1వ గ్రేడు ఇస్తే ఆ బడిని పూర్తిస్థాయిలో మార్చాల్సి ఉంటుందని అభిప్రాయపడినట్లు.

ఎన్‌యూఈపీఏ ఆధ్వర్యంలో..

శాలసిద్ధి కార్యక్రమం విధివిధానాలు, వాటిని అమలు చేసే మార్గదర్శకాలను ఢిల్లీలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌యూఈపీఏ) రూపొందించింది. గతేడాది జనవరి 10 నుంచి అధికారిక వెబ్‌సైట్‌ను ఎంహెచ్‌ఆర్డీ ప్రారంభించింది. www.shaalasiddhi.nuepa.orgలో వివరాలు నమోదు చేయాలి. ఈ వెబ్‌సైట్‌లో పాఠశాలల ప్రమాణాలు, మూల్యాంకనం, శాలసిద్ధికి సంబంధించి అన్ని నివేదికలు పొందుపరిచారు.

పాఠశాల యూనిట్‌గా.. డ్యాష్ బోర్డు

వెబ్‌సైట్‌లోని డ్యాష్ బోర్డులో ప్రతి పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుంటారు. ఇందులో 3 భాగాలు ఉంటాయి. మొదటి భాగం లో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రాథమిక సమాచారం ఉంటుంది. రెండోభాగంలో 7 కీలక రంగాలతో పా టు వాటి మూల ప్రమాణాల్లో పాఠశాల సమగ్ర రూపం ఎలా ఉందో తెలిసిపోతుంది. 3వ దానిలో పాఠశాల నిరంతర అభివృద్ధికి తీసుకునే చర్యల ప్రస్తావన ఉంటుంది. ఈ డ్యాష్‌బోర్డు ద్వారా పాఠశాలల స్థితిగతులను ప్రతి ఒక్కరు తెలుసుకోవచ్చు.

ఇది విప్లవాత్మక చర్య



శాలసిద్ధి ద్వారా పాఠశాలల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అభ్యసన లక్ష్యాలు ఏవిధంగా ఉన్నాయో ఎమ్‌హెచ్‌ఆర్డీ తెలుసుకోవచ్చు. లక్ష్యాల సాధన దిశగా బడులు ఎంత వరకు సఫలీకృతం అవుతున్నాయనే విషయం ఉపాధ్యాయులు పొందుపర్చనున్న ఫీడ్‌బ్యాక్‌తో తెలిసిపోనుంది.

- మనోజ్‌కుమార్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి, ఎస్ఎస్ఏ

వెబ్‌పోర్టల్ ప్రత్యేకతలివీ..

- 'శాలసిద్ధి' వెబ్‌పోర్టల్‌లో పరస్పర చర్చా వేదికను ఏర్పాటు చేశారు. దీనిలో ప్రత పాఠశాల తన స్వీయ మూల్యాంకన నివేదికను సమర్పించే వీలుంది.
- ప్రతి పాఠశాల హెచ్‌ఎం తన యూ-డైస్ కోడ్‌ను యూజర్ ఐడీగా ఉపయోగించి లాగిన్ కావచ్చు.
- అనంతరం పాఠశాలకు సంబంధించిన 7 కీలక అంశాలను పొందుపరచాలి.
- మూల్యాంకనం నివేదికను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు వీక్షించే అవకాశం ఈ పోర్టల్‌లో ఉన్న ప్రత్యేక లక్షణం.
- పరిశీలన అనంతరం ప్రతిస్పందన తెలియజేసే అవకాశం ఉంది.
- పాఠశాల సమాజంతో కలిసి క్రియాశీలకంగా పని చేసేందుకు, పాఠశాల యాజమాన్య సంఘాలతో భాగస్వామ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ పోర్టల్ సాయపడుతుంది.
- విద్యా వనరుల పర్యవేక్షణ, ప్రణాళికల తయారీ, వనరులను సిద్ధం చేసుకోవడంలో శాలసిద్ధి పోర్టల్ ఊతకర్రలా పనిచేయనుంది.
- 1 నుంచి 9 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎమ్ఎహ్ఆర్డీ శాఖ ఆన్‌లైన్‌లో తెలుసుకునే వీలు కలుగనుంది.

పొలంబాటలో కోటి తి(తె)ప్పలు



పాలేరు వాగుపై తెప్ప సాయంతో వెళ్తున్న రైతు ఇద్దయ్య

- పొలాలకు చేరుకునేందుకు పాలేరు వాగు మీదుగా తెప్పల ప్రయాణం
- రామవరం రైతుల జీవన సమరం
- బిక్కుబిక్కుమంటూ ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా)

ఊరి శివారులోని తమ పొలాలకు చేరుకోవాలంటే అక్కడి రైతులు పాలేరు వాగు మీదుగా ప్రమాదకర ప్రయాణం సాగించాల్సి వస్తోంది. ఏటా వర్షాకాలంలో ఇదే తంతు! బతుకుజీవుడా అనుకుంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని.. రైతులు, వ్యవసాయ కూలీలు ఒకరి చేతులు మరొకరు పట్టుకొని గుంపులుగుంపులుగా తెప్పల్లో కూర్చొని వాగు మీదుగా పొలంబాట పట్టాల్సి వస్తోంది. ఈ పరిస్థితి మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలం ఆగపేట శివారులోని రామవరంలో నెలకొంది.

రామవరం గ్రామంలో 150 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. 1930లో పెద్ద ముప్పారం గ్రామం నుంచి వలస వచ్చిన వారితో రామవరం గ్రామం ఏర్పడిందని చెబుతారు. ఊరి సమీపంలోనే పాలేరు వాగు ఉంది. దీనికి ఇరువైపులా సుమారు 60 మంది రైతులకు 150 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఏటా వర్షాకాలంలో ఊరి శివారులో ఉన్న రైతుల పొలాల మార్గాం వాగు ప్రవాహంతో మూసుకుపోతుంటుంది. దీంతో అన్నదాతలు పొలాలకు చేరుకోవాలంటే వాగును తప్పకుండా దాటాల్సిన పరిస్థితి. ఈ గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు వాగు దాటేందుకు పడవలను వాడుతుంటే.. ఇంకొందరు తెప్పలను వినియోగిస్తున్నారు. ఇంకా బాగా వర్షాలు కురిస్తే వారాల కొద్దీ పొలాలను వదిలేసి రైతులంతా ఊళ్లోనే ఉంటారు..

ఆదమరిస్తే అంతే సంగతులు..

పాలేరు వాగు దాటేందుకు రామవరం రైతులు ఉపయోగిస్తున్న తెప్ప, పడవలకు ఒడ్డు దాటే క్రమంలో ప్రమాదం సంభవించే అవకాశాలూ ఉన్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి. మండలంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో 2015 సంవత్సరంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఆ ప్రమాద ఘటనలో 10 పశువులు జలసమాధి అయ్యాయి. ఇక రామవరం రైతులు పెద్ద ముప్పారానికి వెళ్లాలంటే ఆగపేట శివారులోని తండాల నుంచి 7 కిలోమీటర్ల మేర దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పాలేరు వాగుపై బ్రిడ్జీ నిర్మిస్తే కేవలం 1.5 కిలోమీటర్ల దూరంతోనే పెద్ద ముప్పారానికి రైతులు చేరుకొని వ్యవసాయ సాగు అవసరాలను తీర్చుకునే అవకాశం ఉంటుంది. దీనిపై పలువురు ప్రజాప్రతినిధులకు స్థానికులు చెప్పినా పట్టించుకోవడం లేదు.

వాగుపై వంతెన నిర్మించాలి



పాలేరు వాగుపై బ్రిడ్జీ లేకపోవడంతోనే పలుమార్లు రైతులు మృత్యువాత బారిన పడ్డారు. నాయకులు పట్టించుకోకపోవడంతోనే మేం వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

- దైద వెంకన్న, రామవరంవాసి

బ్రిడ్జి నిర్మిస్తేనే కష్టాలు తీరేది



బ్రిడ్జి నిర్మిస్తే వర్షాకాలం, ఎండకాలంలో మాకు బాధలు తప్పుతాయి. పాలేరు వాగుపై బిడ్రి నిర్మించకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా తెప్పల సాయంతో భయం, భయంగా పిల్లలతో బడులకు చేరుకుంటున్నాం.

గుగులోతు హన్మానాయక్, రైతు, పెద్దతండా

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి




బ్రిడ్జి నిర్మిస్తే పాలేరు వాగుల మీదుగా రైతుల రాకపోకలు సుగమం అవుతాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

- భూక్య సంగీత, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు, నర్సింహులపేట



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్‌ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఎను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాదయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) ఒురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటీ పైరటిక్ బి) యాంటీ బయాటిక్
సి) యాంటీ కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యూటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రాఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిల్లో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాప్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం ఫాస్ఫేట్ల్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జీఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జీఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్స్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జులై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

పదాలు గుర్తించండి



```
L Y N Y L G H R T V Z
J U U K Q N Q T I P Z
C W V O W I H D N J R
K A O F A Y H J K H Z
X W P D Q L N U E Y O
W A W T A F J Y R V L
C U D K A H R T B N M
J D M O J I S Q E R D
S T E M A G N V L M D
H V W F V X E H L I W
M A G I C R T U O X M
A Q N K L D D U M O Q
O U N A P R E T E P K
V N N E O B K C M P G
L D A M H O X F E T E
```

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం	....
2. రుబవు	....
3. రువత	....

జంబ్లింగ్ వర్డ్స్

1.BWLO	....
2. HROE	....
3. SWET	....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువ జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

గ్రామ పంచాయతీ ఉద్యోగి మృతి


సోంమల్లు (ఫైల్)

పాలకుర్తి : ఇరవై ఐదేళ్లుగా పాలకుర్తి గ్రామపంచాయతీలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అనపర్తి సోంమల్లు (48) గురువారం ఆకస్మికంగా మృ తి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. సోంమల్లు ఉదయం గ్రామపంచాయతీలో పని చేసి ఇంటికి వెళ్లిన బోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. 2 గంటల తర్వాత కుటుంబ సభ్యులు లేపగా ఆయన మృతి చెంది ఉన్నట్లు వారు గమనించారు. కాగా, సర్పంచ్ అంజమ్మ, మాజీ సర్పంచులు రాంచంద్రం, గంగు కృష్ణమూర్తి తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మృతుడి అంత్యక్రియలకు పంచాయతీ కార్యదర్శి మనోహర్‌స్వామి రూ. 1000 సహాయాన్ని అందించారు. మృతుడి భార్య, కూతురు ఏడాది క్రితం మృతి చెందారు. తండ్రి మృతితో కుమారుడు మహేష్ అనాథగా మారాడు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి


పాలకుర్తిలో విద్యుదాఘాతంతో మృతి చెందిన ఎద్దు

పాలకుర్తి : మండల కేంద్రానికి చెందిన రైతు ఎమ్డీ ఖాజామియాకు చెందిన దుక్కిటెద్దు గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ బావి వద్ద ఉన్న పశువుల పాకలో కట్టివేయగా దుక్కిటెద్దు తాడు తెంపుకొని పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. దుక్కిటెద్దు విలువ రూ. 50 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

క్షేత్రస్థాయి సిబ్బంది లక్ష్యాలను చేరుకోవాలి

డీఆర్‌డీఏ పీడీ జయచందర్‌రెడ్డి


క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ జయచందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్ : ఈజీఎస్‌లో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని డీఆర్‌డీఏ పీడీ జయచందర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన క్షేత్ర స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హరితహారం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈజీఎస్‌లో పని చేస్తున్న సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. హరితహారం కార్యక్రమంలో ప్రతీ గ్రామానికి 20 వేల మొక్కలు నాటాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి నెల 30 ఫాం పాండ్స్ నిర్మించాలన్నారు. సమీక్ష సమావేశంలో ఏపీడీ సంపత్‌రావు, ఎంపీపీ వంగాల జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్‌గౌడ్, ఏపీవో విద్యావతి, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోసిన వాన


వర్షాలు పడడంతో పచ్చగా కనిపిస్తున్న పత్తి చేను

స్టేషన్‌ఘన్‌పూర్: అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు, మూడు రోజులుగా కురిసిన వానలు పంటలకు ప్రాణం పోశాయి. ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన వాణిజ్య పంటలు పత్తి, మొక్కజొన్న, జొన్న, కందులు, పెసర, మిర్చి తదితర పంటలకు ఈ వర్షాలు ప్రాణం పోశాయి. జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే ఖరీఫ్‌లో 2,42,357 ఎకరాల్లో పంటలు సాగు చేస్తే అందులో పత్తి 1,57,943 ఎకరాల్లో సాగు చేశారు. నెల రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో పత్తితో పాటు ఇతర వాణిజ్య పంటలు వాడిపోయే దశకు చేరుకున్నాయి. వర్షాలు పడకపోతే పత్తితో పాటు ఇతర పంటలు ఎండిపోతాయని రైతాంగం ఆందోళన చెందుతున్న తరుణంలో వరుణ దేవుడు కరుణించడంతో ఖరీఫ్ పంటలకు జీవకళ వచ్చింది. బుధవారం జిల్లాలోని మూడు మండలాల్లో వర్షం పడకపోగా అత్యధికంగా కొడకండ్లలో 60 మి.మీ, పాలకుర్తిలో 30.6 మి.మీ, దేవరుప్పుల మండలంలో 18 మి.మీ, పది మండలాల్లో 2.2 నుంచి 8.8 మి.మీల వర్షం నమోదు అయింది. దీనితో రైతుల్లో ఆశలు చిగురించి పత్తి చేన్లలో కలుపులు తీయడం, పిండి పెట్టడం లాంటి కార్యక్రమాలతో రైతులు బిజీబిజీగా మారారు.

సెప్టెంబర్ నుంచి బయోమెట్రిక్ విధానం

సివిల్ సప్లయీస్ సహాయ కమిషనర్ కాశీవిశ్వనాథం


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సివిల్ సప్లయాయ్ సహాయ కమిషనర్ కాశీవిశ్వనాథం

జనగామ, ఆంధ్రజ్యోతి: రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ నుంచి రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సివిల్ సప్లయీస్ శాఖ సహాయ కమిషనర్ కాశీవిశ్వనాథం తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రేషన్‌డీలర్లకు బయోమెట్రిక్ యంత్రం ఉపయోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బయోమెట్రిక్ యంత్రాన్ని ఎలా వినియోగించాలనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జనగామ, లింగాలఘణపురం, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, గుండాల, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాల డీలర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో జేసీ వనజాదేవి డీలర్లకు బయోమెట్రిక్ పరికరాలను అందించి జాగ్రత్తలు వివరించారు. రేషన్ సరుకుల నమోదును సక్రమంగా రికార్డ్ చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఎ స్వో రుక్మిణీదేవి, ఏసీఎస్‌వో రోజారాణి, డీటీసీఎస్ హరిప్రసాద్, తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,10.30,11.30,2.15,5.00,7.45,8.15,10.30

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

SJ CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,12.00,2.30,3.15,6.30,9.45,10.45
PVR Cinemas Inorbit Mall 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK Complex బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR Central Mall ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR Forum Mall 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX ఎ/సి - 10.10,4.05,10.00
Big Cinemas Ameerpet 10.50,1.30,7.50,10.50
Big Cinemas Shameerpet ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis Kukatpally కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - Malkajgiri మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis Attapur అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
Asian Multiplex Kukatpally ఎ/సి - 10.30,1.20,4.30,7.30
Asian Cinemas Attapur 10.45,1.40,4.25,7.25,10.40
Asian Radhika Multiplex 10.50,1.35,7.30,10.40
Asian Cine Square Uppal 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
Miraj Cinemas - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK Multiplex L.B.Nagar 11.00,1.30,4.30,7.00,10.00
Asian Cinemas 10.40,1.30,7.20,10.35
Geetha Asian 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
Cinemas Warangal - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA - కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

ASIAN SHAH SHAHENSHAH - షా షహెన్‌షా - చింతల్

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 8.45,8.45,11.30,11.45,2.45,4.00,5.15,7.45,9.45,11.00

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

MULTIPLEX BVK L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతీమా - కరీంనగర్ 1.50,4.40

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

బొగ్గు కోసం అడవులు బుగ్గి

- యథేచ్ఛగా చెట్ల నరికివేత
- వాల్టా చట్టానికి తూట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు


కాలుతున్న బొగ్గుబట్టి

రఘునాథపల్లి రూరల్

మండలంలో బొగ్గు కోసం అడవులను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటుతుండగా మరోవైపు పెరిగిన చెట్లను కూల్చేస్తున్నారు. బొగ్గు వ్యాపారులు పాగా వేసి అడవులన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా మింగేస్తున్నారు. ప్రధానంగా ఖిలా షాపూర్, కంచనపల్లి, ఎల్లారెడ్డి గూడెం, కోడూరు, మేకలగట్టు, గోవర్ధనగిరి, కోమల్ల, నిడిగొండ శ్రీమాన్నారాయణపురం, గ్రామాల్లో బొగ్గు వ్యాపారులు తిష్ట వేసి ప్రత్యేకంగా కూలీలను నియమించుకుని పచ్చని చెట్లను పెకిలించేస్తున్నారు. సాగు పేరుతో కొందరు చెట్లను తొలగిస్తున్నామని చెపుతుండగా, మరికొందరు ఎందుకు పనికి రాని చెట్లను మాత్రమే తొలగించి వాటిని బొగ్గుకు ఉపయోగిస్తున్నామని అంటున్నారు. నిజానికి వాటి ముసుగులో అటవీ ప్రాంతాల్లోని పలు చెట్లను తొలగిస్తూ బొగ్గు తయారికి కోసం బట్టీలు పెట్టి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు.

అంతేకాదు, కారు చౌకగా కూలీ లకు కిలో బొగ్గుకి కేవలం రూ. 5 నుంచి రూ. 8 చొప్పున చెల్లిస్తూ వారితో బొగ్గు బట్టీలను ఏర్పాటు చేయించి బొగ్గును ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఇందులో జనగామ, వరంగల్, హన్మకొండ పట్టణాలకు చెందిన ముగ్గురు బొగ్గు వ్యాపారులు ఈ ప్రాంతాన్ని మంచి ముడి సరుకు ఉన్న ప్రదేశంగా ఎంపికచేసుకుని కూలీల సాయంతో బట్టీలు నిర్వహిస్తున్నారు.

కంచనపల్లిలోని గ్రామ సమీపంలోని కెనాల్ కింది భాగంగా సుమారు ఐదు లారీల బొగ్గు నిలువలు ఉన్నాయి. రోడ్డుకు కూత వేటు దూరంలోనే ఈ బట్టీలు నిరంతరం కాలుతున్నా ఏ ఒక్క అధికారి అటుగా దృష్టి పెట్టిన దాఖలాలులేవు. దీంతో బొగ్గు వ్యాపారం జోరుగా సాగుతోంది.

సిరులు కురిపిస్తున్న నల్లబంగారం..

నల్లబంగారం బొగ్గు వ్యాపారులకు సిరులు కురిపిస్తోంది. కూలీలకు అతి తక్కువ రేటు చెల్లించి వీరు మీత్రం కోట్ల రూపాయలు గడిస్తున్నారు. కిలో బొగ్గుకు కేవలం రూ.5లకు కొనుగోలు చేసి వరంగల్, హైదరాబాద్, కర్నాటక, రాజస్థాన్ తదితర ప్రాంతాలకు రూ.40 నుంచి రూ.50 ధరకు ఎగుమతి చేస్తున్నారు. ఈ బొగ్గును లాండ్రీ షాపులు, కంసాలి షాపులు, దాబా హోటళ్లు, ఇతర రెస్టారెంట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. చెట్ల నరికివేతను నివారించడానికి ప్రభుత్వం వాల్టా చట్టాన్ని రూపొందించినప్పటికీ ఫలితం ఉండడంలేదు. అధికారులు మాముళ్లకు మరిగి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్లను నరికి వేస్తున్న వారిని శిక్షించి బొగ్గు తయారీని అడ్డుకుని చెట్లను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.


కాల్చడానికి సిద్ధంగా ఉన్న బట్టీ


చెట్లను నరికి ట్రాక్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

చెట్లు నరికితే జైలుకే



- అరుణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, రఘునాథపల్లి

కలప వ్యాపారం పేరుతో, బొగ్గు తయారీ కోసమని చెట్లు నరుకుతున్న వారి వివరాలు తెలియజేస్తే తక్షణం వారిని అదుపులోకి తీసుకుని జైలుకు పంపుతాం. కొందరు తమకు లైసెన్సు ఉందని చెబుతున్నట్టు తెలుస్తోంది. అది తప్పు. మండలంలో లైసెన్స్ పొందిన వ్యక్తులు ఎవరూ లేరు. వాల్టా చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవు. గ్రామాల్లో బొగ్గు బట్టీలు పెడితే ప్రజలు సమాచారం ఇవ్వాలి. ఒకవైపు మొక్కలు నాటుతుంటే మరో వైపు చెట్లను నరికేయడం ఘోరం. ఇంతకంటే నేరం మరొకటి లేదు.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

- జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల బైక్ ర్యాలీలు
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత


కొడకండ్లలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కొడకండ్ల: కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉపాధ్యాయులు బైక్‌ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ఎంఏ హమీద్‌కు వినతిపత్రం అందజేశారు. టీపీటీఎఫ్, డీటీఎఫ్, ఎస్‌టీఎఫ్, టీఎస్‌టీయూఫ్, టీయూటీఏ సంఘాల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పాత విధానాన్ని పునరుద్ధరించేవరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్ సూర్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, నాయకులు జె.శ్రీహరి, ఎస్‌వి. గంగాధర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, ఇన్నారెడ్డి, సారయ్య, టేకులపల్లి జంపయ్య, నాగరాజం, మరియజ్రతుత, భాస్కరాచారి, ప్రసాద్, భాస్కర్, సతీష్‌బాబు, శ్రీధర్, వెంకటేష్, మహేందర్, రవీందర్, భద్రు నాయక్, మోహన్‌రావు, ఆశోక్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: బచ్చన్నపేట హైస్కూల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ విజయభాస్కర్‌కు అందజేశారు.

కార్యక్రమంలో ఉపాద్యాయ సంఘాల నేతలు పి.చంద్రశేఖర్‌రావు, బందారపు లక్ష్మయ్య, ఎం. కృష్ణమూర్తి, శ్రీధర్, ఎం. వెంకటేశ్, తిరుమల్‌రెడ్డి, సత్యనారాయణ, యాదయ్య, యాకస్వామి, శ్రీనివాస్, గోవర్ధన్, ప్రవీణ్, ప్రశాంత్, బాలకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ప్రకటించాలి

- సర్వశిక్షా అభియాన్ పార్ట్ టైమ్ టీచర్ల ధర్నా



అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న సర్వశిక్షా అభియాన్ పార్ట్‌టైమ్ టీచర్లు

జనగామ టౌన్: సర్వశిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లకు కనీస వేతనాలు ప్రకటించి, సమస్యలు పరిష్కారించాలనే డిమాండ్‌తో ఎస్ఎస్ఏ టీచర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు ఆధ్వర్యంలో జేసీకి వినతిపత్రం అందించారు. టీచర్లకు పనికి సమానంగా వేతనం అందించాలని, మహిళా ఉద్యోగులకు ఆరునెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రకాష్, రాజ్‌కుమార్, శ్రవణ్, మంజుల, రజిత, లక్ష్మీ, నిర్మల, రాజేశ్వరీ పాల్గొన్నారు.